ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక
SUPHALA AKSHARAM

SUNDAY 31TH AUGUST 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 155 COST : 3\- KHAMMAM, TELANGANA

ఆదివారం 31 ఆగస్టు 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 155 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## గోదావరికి పోటెత్తిన వరద

నీట మునిగిన బాసర వీధులు



## తెలంగాణ కేబినెట్
# సంచలన నిర్ణయం

**రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని తీర్మానం**
**సెప్టెంబర్‌లోగా స్థానిక ఎన్నికల నిర్వహణకు అంగీకారం**
**ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అజారుద్దీన్‌ల పేర్లు సిఫార్సు**



**హైదరాబాద్,ఆగస్ట్30:**

తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని నిర్ణయించింది. పంచాయతీ రాజ్ చట్టం2018 సవరణకు ఆమోదం తెలిపిన కేబినెట్.. రిజర్వేషన్ల పరిమితిపై గత ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్ స్థానంలో ఈ అసెంబ్లీలో ప్రత్యేక బిల్లు ప్రవేశ పెట్టాలని నిర్ణయించింది. అసెంబ్లీ తర్వాత ప్రత్యేక జీవో తెచ్చి కులగణన ఆధారంగా తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చూస్తోంది. మొత్తానికి స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు

## మరోమారు బంగారం, వెండి ధరల
# పెరుగుదల



**న్యూఢిల్లీ,ఆగస్ట్30:**

దాదాపు ఆగస్టు నెల చివరికి వచ్చినప్పటికీ బంగారం, వెండి రేట్లలో ర్యాలీ కొనసాగుతూనే ఉంది. ప్రధానంగా అమెరికా ఆర్థిక వ్యవస్థ, ట్రంప్ దూకుడు చర్యలతో పాటు- ప్రపంచ భౌగోళిక రాజకీయ పరిస్థితులు ఇన్వెస్టర్లను ప్రభావితం చేస్తున్నాయి. దీనికి తోడు సెప్టెంబర్ ఫెడ్ వడ్డీ రేట్ల తగ్గింపు ఊహాగానాలు గోల్డ్ వంటి సేఫ్ హెవెన్ దిశగా పెట్టుబడిదారులు మారేలా చేస్తోందని రేట్ల పెరుగుదల గురించి బులియన్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. 24 క్యారెట్ల బంగారం రేటు ఆగస్టు 29తో పోల్చితే 10 గ్రాములకు ఆగస్టు 30న రూ.1640 పెరిగింది. అంటే గ్రాముకు రేటు- రూ.164 పెరగటంతో కొనుగోలు దారులకు ధరలుచుక్కలు చూపిస్తున్నాయి. ఇక 22 క్యారెట్ల గోల్డ్ రేటు- ఆగస్టు 29తో పోల్చితే శనివారం అంటే ఆగస్టు 30న 10 గ్రాములకు రూ.150 పెరుగుదలను చూసింది. బంగారం రేట్లతో పాటు- మరోపక్క వెండి కూడా తమ ర్యాలీని వారాంతంలో కొనసాగిస్తోంది. ఆగస్టు 30న కేజీకి వెండి ఆగస్టు 29తో పోల్చితే రూ.11 వందలు పెరగటంతో తెలుగు రాష్ట్రాల్లో స్వచ్ఛమైన సిల్వర్ రేటు- కేజీకి రూ.లక్ష 31వేలకు చేరుకుంది. అంటే గ్రాము వెండి రేటు- రూ.131 వద్ద విక్రయాలు జరుగుతున్నాయి.

## పేదల కోసం తపించిన మహానేత సురవరం

**ఆయన ఆశయాలు కొనసాగించేందుకు కృషి**
**సురవరం సంస్మరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్,ఆగస్ట్30:**

పేదల జీతాలలో మార్పు రావాలని.. వారి కోసం నిరంతరం శ్రమించిన గొప్ప నాయకుడు సురవరం సుధాకర్‌రెడ్డి అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తను నమ్మిన సిద్ధాంతాలను చివరి వరకు ఆచరించిన అవిశ్రాంత యోధుడని కొనియాడారు. సమాజంలో అనాగరికాలు రూపుమాపేలా ఆయన ఎన్నో చైతన్య కార్యక్రమాలు చేపట్టారన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభకు సీఎం హాజరయి మాట్లాడారు. మొదటితరంలో సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణారావు వంటి వారు పాలమూరు జిల్లాకు వన్నెతెచ్చారు. రెండో తరంలో జైపాల్‌రెడ్డి, సురవరం సుధాకర్‌రెడ్డి వంటివారు రాజకీయాల్లో రాణించారు. జైపాల్‌రెడ్డి దక్షిణ భారత్ నుంచి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఎన్నికైన యువ ఎంపీగా ప్రజల్లో నిలిచిపోయారని అన్నారు. అదే కోవలో సురవరం సుధాకర్‌రెడ్డి కూడా గుర్తింపు తెచ్చుకున్ననేత అన్నారు. సిపిఐ కార్యార్శిగా, ఎంపిగా ఆయన చిరస్మరణీయ




## ప్రారభమయిన తెలంగాణ అసెంబ్లీ

**దివంగత ఎమ్మెల్యే గోపీనాథ్‌కు అసెంబ్లీ సంతాపం**
**మాగంటి గోపీనాథ్ లీడర్ అంటూ రేవంత్ నివాళి**
**మండలిలో దివంతగత సభ్యులకు సంతాప తీర్మానం**
**ఉభయ సభలు సోమవారానికి వాయిదా**

**హైదరాబాద్,ఆగస్ట్30:**

తెలంగాణ శాసనసభ, మండలి సమావేశాలు ప్రారంభమయ్యాయి. నాలుగైదు రోజుల పాటు ఈ సమావేశాలు నిర్వహించే అవకాశాలున్నాయి. నూతనంగా ఎన్నికై- శాసనమండలి సభ్యులను మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సభకు పరిచయం చేశారు. అలాగే ఇటీవల మృతిచెందిన మండలి మాజీ సభ్యులు మాగం రంగారెడ్డి, రత్‌ఆకర్‌లకు సభ నివాళి అర్పించిన అనంతరం సోమవారానికి వాయిదే పడింది. అసెంబ్లీలో మరోవైపు ఇటీవల మృతి చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతికి సబ సంతాపం ప్రకటించింది. గోపీనాథ్ మృతిపట్ల సీఎం రేవంత్‌రెడ్డి శాసనసభలో సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. విద్యార్థి రాజకీయాల్లో గోపీనాథ్ చురుగ్గా ఉండేవారని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు. 1985 నుంచి 1992 వరకు తెలుగు యువత అధ్యక్షుడిగా పని చేశారని, ఎన్టీఆర్‌కు విశ్వాసపాత్రుడిగా గోపీనాథ్‌కు సత్సంబంధాలు ఉండేవన్నారు. విద్యార్థి నేతగా , ప్రజాప్రతినిధిగా, సినీ నిర్మాతగా రాణించారని చెప్పారు. గోపీనాథ్ తనకు మంచి మిత్రుడని, సన్నిహితుడని గుర్తు చేసుకున్నారు. గోపీనాథ్ తనకు చిన్ననాటి నుంచే మిత్రుడని పేర్కొన్నారు.



## పవర్ పాయింట్ సంప్రదాయం
# ఎక్కడుంది?

**గతంలో మేం అడిగితే ఇవ్వలేదే అన్న భట్టి**
**సమస్యలపై చర్చకు ఎప్పుడూ సిద్ధమన్న శ్రీధర్ బాబు**



## యూరియా కొరతపై బిఆర్ఎస్ డ్రామాలు

**వీరి రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారు**
**మండిపడ్డ వ్యవసాయ మంత్రి తుమ్మల**

**హైదరాబాద్,ఆగస్ట్30:**

రాష్ట్రంలో యూరియా కొరత ఉందంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ చేసిన ఆందోళనపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఫైర్ అయ్యారు. యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వం కారణమని మీకు తెలియదా అంటూ ప్రశ్నించారు. కేంద్రం వల్ల యూరియా కొరత ఉంటే మాపై విమర్శలు చేస్తారా అని బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదంతా కావాలని చేస్తున్న డ్రామాగా ఆయన అభివర్ణించారు. రేవంత్ సర్కార్‌ను బద్నాం చేసేందుకే బీఆర్ఎస్ దిగజారుడు రాజకీయం చేస్తోందని విమర్శించారు. యూరియా స్లపైలో నిర్లక్ష్యంపై కేంద్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. యూరియాపై బీఆర్ఎస్ నేతలది కపట నాటకమని.. బీఆర్ఎస్ నాటకాలను రైతులు నమ్మరని అన్నారు. అనవసరంగా రైతులను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో యూరియా సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారంబీఆర్ఎస్ నేతలు ఆందోళనకు దిగారు. ముందుగా వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ నేతలు.. యూరియా సమస్యను పరిష్కరించాలని వ్యవసాయ శాఖ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం తెలంగాణ సచివాలయం ముందు బైఠాయించి ఆందోళన చేశారు. ఈ ధర్నాలో హరీష్ రావు, కేటీ-ఆర్, తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బీఆర్ఎస్ ఆందోళనతో సచివాలయం దగ్గర కాసేపు ఉద్రిక్తత నెలకొంది. దీనిపై మంత్రి తుమ్మల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపికి అనుకూలంగా బిఆర్ఎస్ కావాలనే ఆందోళన చేస్తోందన్నారు. ఎరువులు సరఫరా చేయని కేంద్రాన్ని నిలదీయకుండా గతంలో తాము అంతా గొప్పలు చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు.



# పేదల కోసం తపించిన మహానేత సురవరం









సేవలు అందించారని అన్నారు. ఆయన సిద్ధాంతాలు ప్రజలకు అర్థమయ్యేలా చేస్తాం. ప్రజలకు సురవరం సుధాకర్‌రెడ్డి ఎప్పుడూ గుర్తుండేలా మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం అని అన్నారు. రాజకీయం అంటేనే అధికారం అన్నట్టుగా కొందరు వ్యవహరిస్తున్నారు. అధికారంలో ఉంటాం కానీ, ప్రతిపక్షంగా ఉండలేమన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఐదేళ్లు కూడా ప్రతిపక్షంగా వ్యవహరించేందుకు కొందరు ఇష్టపడట్లేదని పరోక్షంగా బిఆర్‌ఎస్‌పై విసుర్లు విసిరారు. కమ్యూనిస్టులు మాత్రం ఎన్నేళ్లు అయినా ప్రతిపక్షంలో ఉండేందుకు ఇష్టపడతారు. ప్రజల తరఫున మాట్లాడటం, పోరాడటం పెద్ద బాధ్యత. ప్రస్తుత రాజకీయాల్లో ప్రజల తరఫున పోరాడేందుకు నేతలు ముందుకు రావట్లేదు. సమస్యలపై పోరాడి.. ప్రజావ్యతిరేక ప్రభుత్వాలను దించడంలో కమ్యూనిస్టులు ముందున్నారని సీఎం వ్యాఖ్యానించారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం దిగిపోయినా కమ్యూనిస్టులే కారణమని తన నమ్మకం తనదని సిఎం అన్నారు . రవీంద్ర భారతిలో సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభకు హాజరయ్యారు రేవంత్. సురవరం చిత్రపటానికి నివాళి అర్పించారు. కమ్యునిస్టులంటేనే ప్రతిపక్షమని అన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతం,ఆలోచన ఇంకా పెరగాలన్నారు రేవంత్. కమ్యునిజం అంటే లైబ్రరీలో దొరికే పుస్తకం కాదని.. కమ్యూనిస్టులంటేనే ప్రజల కోసం కొట్లాడే వాళ్లని అన్నారు. కమ్యూనిస్టులంటే ప్రజలకు ఓ భరోసా,నమ్మకం ఉందన్నారు. సురవరం ఉంటే ఓట్ చోరీపై మరింతగా పోరాడే వారరన్నారు. మహారాష్ట్రలో నాలుగు నెలల్లో కొత్తగా కోటి మంది ఓటర్లు పుట్టుకొచ్చారని ఆరోపించారు సీఎం రేవంత్. బీహార్ లో 65 లక్షల కొత్త ఓట్లు- వచ్చాయని చెప్పారు. ఓట్ల తొలగింపుతో ఈ సమస్యకు పరిష్కారం దొరకదన్నారు. సురవరం చివరి శ్వాస వరకు సీపీఐతోనే ఉన్నారని.. 65 సంవత్సరాల పాటు- ఎర్రజెండా నీడనే ఉన్నారని కొనియాడారు రేవంత్. సురవరం సామాజిక చైతన్యం ఉన్నవారన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి సూచనతోనే తెలుగు యూనివర్శిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టామన్నారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, నారాయణ, మంత్రి జూపల్లి కృష్ణారావు, సీపీఎం నేత బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం, గుమ్మడి నర్సయ్య, ప్రొ.హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కేబినెట్
# సంచలన నిర్ణయం

జరుగుతాయనే దానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెర దింపింది. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో శనివారం భేటీ- అయిన తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు చేసింది. స్థానిక ఎన్నికల రిజర్వేషన్లలో పరిమితి ఎత్తివేయాలని కూడా కేబినెట్ నిర్ణయించింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం పేర్లను గవర్నర్‌కు క్యాబినెట్ సిఫార్సు చేసింది. అసెంబ్లీ కమిటీ- హాలులో జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంతోపాటు-, ఇటీ-వలి వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంపైనా చర్చించారు. పంటలు, రోడ్లు, ఇతర నష్టాలపై కేంద్ర ఆర్థికశాఖ సాయం కోరుతూ తీర్మానం చేశారు. కేబినేట్ వివరాలను మంత్రి పొంగులేటి మీడియాకు వివరించారు. మరోవైపు సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి కూడా క్యేబినెట్ నిర్ణయం తీసుకుందని అన్నారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్‌లోగా జరపాలని కోర్టు ఆదేశించింది. మొత్తం రిజర్వేషన్ల పరిమితి 50 శాతానికి మించకూడదని గత ప్రభుత్వం 2018 ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. దీనిపై ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కు పంపింది. ప్రస్తుతం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉందన్నారు. ముస్లిం కోటా పేరుతో బీజేపీ బిల్లును అడ్డుకుంటోంది. రాష్ట్రపతి ఆమోదం తెలపకుండా ప్రధాని మోదీ సర్కార్ అడ్డుకుంటోంది. కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలపాలని ఢిల్లీలో నిరసన కూడా తెలిపినట్లు వెల్లడంచారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ లుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను సిఫారసు చేస్తూ తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు తీర్పుతో కేబినెట్ మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లను సిఫారసు చేసింది. అయితే కోదండరాం పేరుతో పాటు- ఈ సారి అమీర్ అలీ ఖాన్ స్థానంలో అజారుద్దీన్ కు స్థానం కల్పించాలని నిర్ణయించారు. ఎమ్మెల్సీలుగా కోదండరాం, ఆమిర్ అలీఖాన్ నియామకాన్ని సవాల్ చేస్తూ బీఆర్‌ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ 2024 ఆగస్టులో సుప్రీంకోర్టులో సివిల్ అప్లికేషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్ ను విచారించిన సుప్రీం కోర్టు.. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంలో ప్రొఫెసర్ కోదండరాం, ఆమిర్ అలీ ఖాన్ కేసు విషయంలో 2025 ఆగస్టు 13 న స్టే విధించింది. 2024 ఆగస్టు 14న తాము ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల తర్వాత జరిగిన పరిణామాలు ఆ ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఉంటే ఎమ్మెల్సీల నియామకాన్ని రద్దు చేస్తామని వ్యాఖ్యానించింది. అయితే.. ఏదైనా తుది ఉత్తర్వులకు లోబడే ఉంటుందని స్పష్టం చేస్తూ.. తదుపరి విచారణను 2025 సెప్టెంబర్ 17కు వాయిదా వేసింది. ఈ క్రమంలో మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పేర్లను సిఫారసు చేసింది తెలంగాణ కేబినెట్.. ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను ఖరారు చేసింది. అయితే ఈ సారి అమిర్ అలీ ఖాన్ ప్లేసులో అజారుద్దీన్ కు అవకాశం కల్పించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో అజారుద్దీన్ కు ఎమ్మెల్సీ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. దీంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ తరపున కొత్త అభ్యర్థికి అవకాశం రానుంది. ఇకపోతే బీసీ రిజర్వేషన్లపై కేబినెట్‌లో కీలక చర్చ జరిగిందని,

అసెంబ్లీలో రిజర్వేషన్ బిల్లులను ఆమోదిస్తాం అని పొంగులేటి అన్నారు. భారీ వర్షాలతో కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లింది. పంట, ఆస్తి, రహదారుల నష్టం అధికంగా జరిగింది. వరద నష్టాన్ని అంచనా వేయాలని అధికారులకు చెప్పాం. వర్షాల వల్ల జరిగిన నష్టం అంచనాల పై సెప్టెంబర్ 4న ఉన్నతాధికారుల సమావేశం నిర్వహిస్తాం అన్నారు. గోలల పాలసీ విధి విధానాలపై చర్చించాం. 2022 – 23 లో రబీ ధాన్యం సేకరణకు టెండర్లు పిలిచారు. మిల్లర్లకు ఇచ్చిన 7లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రికవరీ కాలేదు.. వారి పై పీడీ యాక్ట్ పెట్టడాని-కై-నా ప్రభుత్వం వెనకాడదు. మత్స్య సహకార సంఘాలకు పర్సనల్ ఇంచార్జీలను నియమించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్ కు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు.

## ప్రకృతి విధ్వంసానికి పరాకాష్ట !

ప్రకృతి విధ్వంసంపై ప్రజల్లో చైతన్యం కానరావడం లేదు. మన చేజేతులా ప్రకృతిని నాశనం చేస్తున్నాం. ఫలితం అనుభవిస్తున్నాం. మనం జీవించి ఉండగానే ఎన్నో విపత్తులను చూస్తున్నాం. ఎక్కడికక్కడ చెరువుల విధ్వంసం, ఆక్రమణలతో ఇప్పుడు ఇళ్లలోకి వరదనీరు వచ్చి చేరుతోంది.ఎందుకిలా జరిగిందో,జరుగుతుందో ఆలోచించడం లేదు. ఇల్లూవాకిలీ, పొలంగట్రా నీట మునిగాక ప్రభుత్వాలను నిందిస్తూ సాయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నాం. ప్రతి గ్రామంలో వందల ఏళ్ల క్రిం ఉన్న చెరువులును గుట్టలను, వాగులను వంకలను మాయం చేస్తున్నాం. మనకు లాభం జరిగిందా లేదా అన్న కోణంలోనే ఆలోచన చేస్తున్నాం. అదుకే ప్రకృతి ప్రకోపించి మన ఇళ్లనే మనముందే ముంచేస్తోంది. అందుకు తాజా వర్షాలే నిదర్శనం. చెరువుఉల, వంకలు, వాగులు అలాగే ఉండివుంటే వచ్చిన నీరు వచ్చినట్లు మళ్లీ పోయేది. దానికి దారిలేకుండా చేసిన పాపానికి మనం ఫలితం అనుభవిం చాల్సిందే. తెలుగు రాష్ట్రాలతో పాటు ఉత్తరాది రాష్ట్రాలు జలప్రళయంతో విలవిల్లాడుతున్నాయి. నిజామాబాద్, మెదక్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో వరదలకు ప్రకృతి విధ్వంసం కారణమని గుర్తించాలి. ఇకపోతే క్లౌడ్ బరస్టతో కుంభవృష్టి కురుస్తోంది.ఉత్తరాదిలోని ఉత్తరాఖండ్ లోని రుద్రప్రయాగ్, చమోలీ జిల్లాల్లో కుంభవృష్టి అనేక గ్రామాలను ముంచెత్తుతోంది. ఉత్తరాఖండ్‌లో తాజాగా మరోసారి క్లౌడ్‌బర్స్ సభవించింది. అనేక చోట్ల ఇళ్లుకూలి అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. హిమాచల్‌ప్రదేశ్, జమ్మూకశ్మీర్ రాష్ట్రాల్లో అనేక జిల్లాలకు సంబంధాలు తెగిపోయాయి. జమ్మూకశ్మీర్‌లో ఇప్పటివరకు 40 మంది ప్రాణాలు కోల్పోయారు. శ్రీనగర్, అనంత్‌నాగ్‌ల్లో నదులు ప్రమాదస్థాయిని మించి ఉప్పొంగడంతో, గండ్లుపడి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంజాబ్‌లో గ్రామాలన్నీ జలదిగ్బం ధంలో చిక్కుకున్నాయి. వ్యవసాయ భూములు అదృశ్యమయ్యాయి. దేశ రాజధాని ఢిల్లీలో కూడా భారీ వర్షపాతం నమోదైంది. యమునా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. నైరుతి పవనాల ప్రభావం తీవ్రంగా ఉంటోంది. ఈ ఆగస్టులో ఎప్పుడూ లేనంతగా క్లౌడ్ బరస్ట్ కారణంగా భారీ వర్షాలు ప్రారంభమయ్యాయి. హిమాలయ పర్వత వాలు ప్రాంతాలు ఒరిగిపోయాయి. మైదానప్రాంతాల్లో గట్లు దెబ్బతిన్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంటపొలాలు నీట మునిగాయి. రైతన్నలు పూర్తిగా రోడ్డున పడ్డారు. తక్కువ సమయాల్లో ఎడతెరిపిలేని కుంభవృష్టి స్థానిక నేలకోతను పెంచుతుంది. కొండచరియలు విరిగిపడి సమీప నివాసాలను ధ్వంసం చేస్తున్నాయి. ఊళ్లకు ఊళ్లే కొట్టుకు పోతున్నాయి. పదుల సంఖ్యలో జనం మృత్యువాత పడుతున్నారు. ఒఇలా ఎందుకు జరుగుతుందో ప్రజలు ఆలోచించాలి. ప్రభుత్వాలు చర్చించాలి. కార్యాచరణకు దిగాలి. ప్రకృతి వైపరీత్యాల నుంచి అనుభవాలు నేర్చుకోవడం లేదు. మనం చేస్తున్న విధ్వంసం గురించి మాట్లాడకుండా, వాటిని విస్మరించి ప్రకృతి విపత్తును అసాధారణమైనదిగా చర్చిస్తున్నాం. కొండచరియలు విరిగి పడడానికి కూడా మనం చెట్లను తొలగించడం, బండలను పగుల గొట్టడం అని తెలుసుకోవడం లేదు. దేశంలోని 16 రాష్ట్రాలు, హిమాలయ రీజియన్ లోని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు, ఈశాన్యంలోని హిమాలయ పర్వత దిగువ భాగాలు, పశ్చిమ కనుమలు ఇవన్నీ కొండచరియలు విరిగిపడే ప్రాంతాలుగా జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధ్యయనంలో గుర్తించింది.

రోడ్లు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలు, ఎలాంటి ప్రణాళిక లేకుండా సాగించే కొండ క్వారీ పనుల కారణంగా కొండచరియలు విరిగిపడడానికి కారణమవుతున్నాయని హెచ్చరించింది. హిమాలయ పర్వత ప్రాంతాల్లో ఇష్టం వచ్చినట్లుగా చెట్లను కూల్చివేశారు. దీంతో కొండలపై ఉన్న సారవంతమైన మట్టి వర్షాలకు కొట్టుకుపోయి, కొండచరియలు విరిగిపడుతున్నాయి. దీంతోపాటు- పంట పొలాల్లోకి, ఇళ్లలోకి బురద

ప్రవాహంలా వచ్చిచేరుతోంది. ఎన్నో ప్రాణాలు జలసమాధి అవుతున్నాయి. ఇవన్నీ స్వయం కృతాపరాధాలే. పర్యావరణ సున్నితమైన హిమాలయ రాష్ట్రాల్లో కొండవాలు ప్రాంతాలు అత్యంత బలహీనమైనవని, వాటిని తిరిగి పొందలేమని పర్యావరణ శాస్త్రవేత్తలు ఎన్ని హెచ్చరికలు చేసినా పెడచెవిన పెడుతున్నాం. ప్రజలు, ప్రభుత్వం చేస్తున్న విధ్వంసంగా దీనిని గుర్తించాలి. ప్రభుత్వాలు ఈ విధ్వంసాన్ని అడ్డుకోవడం లేదు. అలాగని ప్రజలు కూడా తమ వైఖరి మార్చుకోవడం లేదు. అంతెందుకు మనదగ్గర పోడు వ్యవసాయంతో అడవులను నరికివేస్తున్నాం. దీనిని అడ్డుకుని అడవులను పెంచాల్సిన బాధ్యతలను విస్మరించి, పోడు రైతులను ప్రోత్సహిసతున్నారు. భారీ వర్షాల కారణంగా భూమి కొతకు గురికావడంతో ఆనకట్టల్లో పూడిక పేరుకుపోతోంది. వరదలతో దిగువ ప్రవాహాలు పెరుగుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు అదే పనిగా సంభవిస్తున్నాయనడానికి ఇదంతా మానవ తప్పిదమని గుర్తించడం లేదు. అవసరాల కోసం అడవులను నరికివేస్తున్నారు. కొండవాలు ప్రాంతాలను తొలగించడం, పరీవాహక ప్రాంతం కుదించుకుపోవడం, జనాభా పెరిగిపోతుండడం వీటన్నిటి ఫలితం ఎంతటి విధ్వంసాన్ని కలిగిస్తుందో ప్రత్యక్షంగా చూస్తున్నాం. ఈ

అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఒక ప్రణాళికతో ప్రకృతి విధ్వంసాన్ని ఆపితే..కొంతయినా తగ్గించు కోవడం సాధ్యం కాగలదు. తరచుగా సంభవిస్తున్న ఈ విపత్తుల నివారణకు ముందస్తు ప్రణాళికలు ఆలోచించడం లేదు. ఇప్పటికీ సమయం మించిపోలేదు. దీనికంతటికీ కారణమైన పలు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. చెట్లను నరకడం, గుట్ంటలను పిండిచేయడం, కొండవాలు ప్రాంతాలను ధ్వంసం చేసయడం, అడవులను నరకడం తక్షణం ఆపాలి. కాలువుల, చెరువులను పునరుద్దరించాలి. అలాగే జనాభా నియంత్రణ కూడా జరగాలి. ఇదంతా పెరుగుతున్న జనాభా వల్ల కూడా జరుగుతోంది. మనిషి తన మనుగడ కోసం ప్రకృతిని విధ్వంసం చేస్తున్నాడని గుర్తించి కఠిన నివారణ చర్యలకు పూనుకోవాలి. అప్పుడే ఈ విధ్వంసం కొంతయినా ఆపగలం.



## ప్రారంభమయిన తెలంగాణ అసెంబ్లీ

ఆయన మృతి తనను వ్యక్తిగతంగా తీవ్రంగా కలిచివేసిందని గోపీనాథ్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంతాప తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంగా సీఎం రేవంత్ మాగంటి గోపీనాథ్ జీవన ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. రాజకీయంగా పార్టీలు వేరైనా.. వ్యక్తిగతంగా నాకు మంచి మిత్రుడని తెలిపారు. ఆయన విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుకుగా ఉన్నారని అన్నారు. 1983లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో ఆయన తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారని.. 1985 నుండి 1992 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తెలుగు యువత అధ్యక్షుడిగా సేవలందించారని తెలిపారు.1987-88 లో హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ- డైరెక్టర్‌గా 1988-93లో జిల్లా వినియోగదారుల ఫోరం సభ్యుడిగా విశేష కృషి చేశారు. గోపీ ఎన్టీఆర్‌కు గొప్ప భక్తుడు. సినీరంగంలోనూ నిర్మాతగా రాణించారు. వరసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్ని-కై- ఘనత సాధించిన వారిలో మాగంటి గోపీనాథ్ ఒకరని అసెంబ్లీలో సీఎం రేవంత్ తెలియజేశారు. చూడటానికి ఆయన క్లాస్ గా కనిపించినా జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఆయన మాస్ లీడర్ అని అన్నారు. గోపీనాథ్ అకాల మరణం వారి కుటుంబానికి తీరని శోకాన్ని మిగిల్చిందని.. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నట్లు- పేర్కొన్నారు. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌లు మాట్లాడుతూ గోపీనాథ్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గోపీనాథ్‌తో తనకు చిరకాల మిత్రుత్వం ఉందని శ్రీధర్ బాబు అన్నారు. తరవాత కెటిఆర్, ఇతర సభ్యులుఉమాట్లాడుతూ గోపీనాథ్ మృతికి సంతాపం ప్రకటించారు. అనంతరం సభ సోమవారానికి వాయిదా పడింది.

## పవర్ పాయింట్ సంప్రదాయం
# ఎక్కడుంది?

హైదరాబాద్,ఆగస్ట్30:ప్రతిపక్షాలకు అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చే సంప్రదాయం లేదని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. భారత రాష్ట్ర సమితి హయాంలో తాము పీపీటీకి అవకాశం ఇవ్వాలని లేఖ ఇచ్చినట్లు గుర్తుచేశారు. అప్పుడు తమకు ఎందుకు అవకాశం ఇవ్వలేదని ప్రశ్నించారు. అప్పడు లేని సంప్రదాయం ఇప్పుడు ఎలా ఉంటుందన్నారు. ప్రభుత్వం రూ.6,500 కోట్ల వడ్డీ కట్టట్లేదనే భారత రాష్ట్ర సమితి వాదన సరికాదని పేర్కొన్నారు. మరి వడ్డీలు ఆ పార్టీ నేతలు కడుతున్నారా అని ప్రశ్నించారు. ప్రజలను ఎంతోకాలం తప్పుదోవ పట్టించలేరని అన్నారు. మరోవైపు శాసనసభలో కాళేశ్వరంపై పీపీటీకి అవకాశం ఇవ్వాలని భారత రాష్ట్ర సమితి నేతలు డిమాండ్ చేస్తున్నారు. తాము పూర్తి ప్రజాస్వామికంగా వ్యవహరిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో చర్చకు అందరికీ పూర్తిస్థాయిలో అవకాశం ఇస్తామన్నారు. తప్పులు చేసినవారికి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఎందుకు అని భారత రాష్ట్ర సమితి నేతలను ప్రశ్నించారు. తెలంగాణలోనే కాదు.. దేశం మొత్తం యూరియా కొరత ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. యూరియా కోసం సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రానికి లేఖ రాశారని చెప్పారు. కేంద్ర మంత్రులతో మాట్లాడి ఒత్తిడి తెచ్చారన్నారు. తమ ఒత్తిడితోనే యూరియా కొంత సాధించినట్లు- వివరించారు. తెలంగాణ అభివృద్ధే లక్ష్యమని కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి అన్నారు. ఆమె పార్టీ నేతలతో కలిసి గన్ పార్క్ వద్ద నివాళి అర్పించి మాట్లాడారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని విమర్శించారు. తమ ప్రభుత్వం ఒక్కొక్క సమస్యను పరిష్కరిస్తోందని వివరించారు. వరదలతో నష్టపోయిన వాళ్లను ఆదుకోవాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం అన్ని పార్టీలు ముందుకు రావాలి. కేసీఆర్ ఎందుకు అసెంబ్లీకి రావడం లేదు. ఫామ్ హౌస్‌లో ఉండటంలో అర్థం ఏమిటి? అసెంబ్లీకి రాను.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని కేసీఆర్‌ను చెప్పమనండని విజయశాంతి అన్నారు.

## గోదావరికి పోటెత్తిన వరద

ఆదిలాబాద్,ఆగస్ట్30:నిర్మల్ జిల్లా బాసర వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. రెండు రోజులుగా వరద పెరగడంతో గోదావరి నుంచి సరస్వతి ఆలయం వరకు ప్రధాన రహదారి జలమయమైంది. వరదనీరు వ్యాసమహర్షి ఆలయానికి, ఆలయ ఆవరణలోని తితిదే గృహాల వరకు చేరుకుంది. ఆలయం వద్ద దుకాణాలు, ప్రైవేటు- లాడ్జులు, సత్రాలన్నీ నీట మునిగాయి. దీంతో సరుకులు మొత్తం నీటిలో కొట్టుకు పోయాయని దుకాణదారులు విలపించారు. గంగాదేవి, సూర్యేశ్వర శివాలయం, అక్షర కాలనీ, ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంక్‌లు జలమయమయ్యాయి. అక్షర కాలనీలో చిక్కుకున్నవారిని ట్రాక్టర్ల సహాయంతో

సురక్షిత ప్రాంతాలకు తరలించారు. స్థానిక నాగభూషణ్ విద్యాలయంలో 30 మంది విద్యార్థులు, ఆరుగురు టీ-చర్లు చిక్కుకున్నారు. వరద చుట్టు-ముట్టడంతో భవనం పై అంతస్తుకు వెళ్లి తలదాచుకున్నారు. వారిని బయటకు తీసుకొచ్చేందుకు వెళ్లి మరో 8 మంది కూడా వరదనీటిలో చిక్కుకున్నారు.

## మాతరుతున్న అంతర్జాతీయ సమీకరణాలు
### మోడీ చైనా పర్యటనపై సర్వత్రా ఆసక్తి
### శాశ్వత మిత్రులు, శతృవులు ఉండరన్న రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ,ఆగస్ట్30: ట్రంప్ సుంకాల బాదుడు వేళ అంతర్జాతీయ సమీకరణాలు మాతరుతు న్నాయి. మోడీ చైనా పర్యటనపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సందర్భంగా శాశ్వత మిత్రులు, శతృవులు ఉండరని రాజ్‌నాథ్ సింగ్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నారు. ఆయా దేశాల మధ్య శాశ్వత మిత్రత్వం.. శత్రుత్వం అంటూ ఏమీ ఉండదని, అలాగే శాశ్వత మిత్రులు కాని, శత్రువులు కాని ఉండరని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కేవలం ఏదేశానికి తగ్గట్లుగా ఆ దేశానికి ఉపయోగపడే శాశ్వత ప్రయోజనాలే ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే రక్షణరంగంలో ఆత్మనిర్భరత సాధించడం అత్యావశ్యకమని ఓ జాతీయ మీడియా సదస్సులో పాల్గొని మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడి-ఆపరేషన్ సిందూర్ తదనంతర పరిణామాలు, ట్రంప్ టారిఫ్‌లు, ప్రధాని మోదీ చైనా పర్యటన నేపథ్యంలో భారత్ అనుసరిస్తోన్న వైఖరిని వెల్లడించారు. ప్రపంచం వేగంగా మారుతోంది. అదే సమయంలో కొత్త సవాళ్లు పుట్టుకొస్తున్నాయి. మహమ్మారులు, ఉగ్రవాదం, ప్రాంతీయ ఘర్షణలు వంటి వాటితో ఈ శతాబ్దం అత్యంత సవాలుతో కూడి ఉందని అర్థమవుతోంది. ఈనేపథ్యంలో మన వ్యూహాత్మక అవసరాల దృష్ట్యా..

ఆత్మనిర్భరత అనేది అత్యావశ్యకం అన్నారు. మనకు శాశ్వత శత్రువులు, మిత్రులు ఉండరు. శాశ్వత ప్రయోజనాలే ఉంటాయి. భారత్ ఎవరినీ శత్రువుగా పరిగణించదని కూడా వెల్లడించారు. మన రైతులు, వ్యాపారవేత్తల ప్రయోజనాలే మనకు ముఖ్యం. ప్రస్తుతం మారుతున్న భౌగోళిక రాజకీయాల కారణంగా రక్షణ పరంగా విదేశాలపై ఆధారపడటం సరైన ఎంపిక కాదని స్పష్టమవుతోందని అన్నారు. స్వావలంబన అనేది మన ఆర్థిక వ్యవస్థకు, భద్రతకు అత్యవసరం. 2014లో మన రక్షణ రంగం ఎగుమతుల విలువ రూ.700 కోట్లు-. ఇప్పుడది రూ.24వేల కోట్లకు చేరింది. ఈ గణాంకాలు చూస్తుంటే.. భారత్ ఒక కొనుగోలుదారుగానే మిగలకుండా ఎగుమతిదారుగా మారుతుందని వెల్లడవుతోంది. ఇక మన బలగాలు స్వదేశీ పరికరాలతో లక్ష్యాలపై కచ్చితత్వంతో చేసిన దాడులు.. దూరదృష్టి, సమన్వయానికి నిదర్శనం. అలాంటి సన్నద్ధత లేకపోతే ఏ మిషన్ విజయవంతం కాదని మంత్రి రాజస్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. భారత్‌ను మిత్ర దేశం అంటూనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై సుంకాల మోత మోగించారు. రష్యా నుంచి ముడిచమురు కొంటున్న భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు గతంలో విధించిన 25 శాతానికి అదనంగా మరో 25 శాతం సుంకాలు విధించారు. అవి ప్రస్తుతం అమలవుతున్నాయి. ఈ తరుణం లోనే ఏడేళ్ల తర్వాత తొలిసారి ప్రధాని మోదీ చైనా పర్యటనకు వెళ్తుండటం ప్రాధాన్యం సంతరించుకుంది.

అయితే ఆసియాలో బలమైన కూటమి ద్వారా అమెరికాను ఎదుర్కోవాలన్న అభిప్రాయం కూడా బలపడుతోంది. భారత్, చైనాలు సఖ్యతగా ఉంటే ఎలాంటి ఒత్తిళ్లనైనా తట్టుకోవచ్చి అంటున్నారు.



# పదవీ విరమణ పొందిన ఆరుగురు పోలీసు అధికారులను ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు









**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /30 ఆగస్టు / అక్షరం న్యూస్ :**

పోలీస్ శాఖలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తూ ఎనలేని సేవలందించి ఈ రోజు పదవీ విరమణ పొందిన ముగ్గురు ఎస్ఐలు,ఇద్దరు ఏఎస్సైలు ఒక హెడ్ కానిస్టేబుల్ ను ఈరోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజా ఐపిఎస్ హేమచంద్రాపురం లోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాల్ నందు ఘనంగా సత్కరించారు.కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఖాజా మక్సుద్ అలీ ఖాన్, అశ్వాపురం స్టేషన్ నందు ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న కొత్తా నాగేశ్వరరావు,లక్ష్మిదేవిపల్లి పోలీస్ స్టేషన్ నందు ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న మందపల్లి ప్రసాద్ రావు,జూలూరుపాడు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ కుక్కమళ్ళ కోటేశ్వరరావు,ఇల్లందు పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న చిన్నధనపాల్ రవి,మరియు ములకలపల్లి పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు కన్నిడి వెంకటేశ్వర్లు గార్లు ఈ రోజు పదవీ విరమణ పొందడం జరిగింది.పదవీ విరమణ పొందిన ఈ ఆరుగురు అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శాలువాలతో మరియు పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది.అనంతరం పోలీస్ శాఖలో వీరి అనుభవాలను జిల్లా ఎస్పీ పంచుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు.సుమారు 40 ఏళ్ల పైన పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందించిన అధికారుల అనుభవాలను నూతనంగా పోలీస్ శాఖలో భర్తీ అయిన అధికారులు సిబ్బంది స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.పోలీసు శాఖ నుండి పదవీ విరమణ పొందిన అధికారులు మరియు సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.తమ దైనందిన కార్యక్రమాలలో వ్యాయామం,యోగా,ధ్యానం వంటి వాటిని అనుసరిస్తూ తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.అనంతరం పదవీ విరమణ పొందిన ఆరుగురు అధికారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి,ఏఓ మంజ్యా నాయక్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణా రెడ్డి,ఎంటిఓ సుధాకర్,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు మరియు జిల్లా పోలీస్ అధికారుల సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం







**కరీంనగర్/ చిగురుమామిడి /ఆగస్టు 30 ( అక్షరం న్యూస్)**

కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం శనివారం చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు.కమీషనర్ గౌష్ ఆలం పోలీస్ స్టేషన్ సిబ్బంది పరేడ్‌ను, పరిసరాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలోని స్వాధీనం చేసుకున్న వాహనాల వివరాలను ఎస్సైని అడిగి తెలుసుకున్నారు.హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి, వారికి కేటాయించిన విధులు, రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్ లో నమోదైన కేసుల వివరాలను సక్రమంగా పొందుపరచాలని సూచించారు.తెలంగాణ పోలీసులు వినియోగించే సీసీటీఎన్ఎస్ – 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఈ–సమన్ల జారీ, టీఎస్–కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ–సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్‌లో ఆర్థిక, ఆర్థికేతర నేరాలు, సీడీఆర్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ వార్న్ కెమెరాలు వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, వాటిని రోజువారీ విధుల్లో విరివిగా వినియోగించాలని ఆదేశించారు.ఎఫ్.ఐ.ఆర్ ఇండెక్స్‌ను పరిశీలించి, పెండింగ్ కేసులపై సమీక్ష జరిపి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకొని, విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. చిగురుమామిడి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలను సెక్టార్లుగా, సబ్–సెక్టార్లుగా విభజించి, వాటికి గ్రామాల వారీగా పోలీస్ అధికారులను కేటాయించాలని ఆదేశించారు.నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పోలీస్ స్టేషన్‌లో అన్ని రకాల విధులను నేర్చుకోవాలని, రికార్డు నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు వంటి విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, ప్రతి నెలా వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలని ఆదేశించారు.ఈ తనిఖీలో రికార్డుల మెయింటనెన్స్ , పోలీస్ స్టేషన్ పర్యవేక్షణ బాగుందని ఎస్సై పి . సాయికృష్ణ మరియు అతని సిబ్బందిని పోలీస్ కమీషనర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సదన్ కుమార్ ఎస్సై పి . సాయికృష్ణ లతో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి లాభాల్లో కాంట్రాక్ట్ కార్మికులకు 20 వేలు బోనస్ ఇవ్వాలి.

**సెప్టెంబర్ 12 ఛలో ప్రజా భవన్ కు వేలాదిగా కదిలి రావాలి.**

**సింగరేణి జేఏసీ నాయకుల పిలుపు.**

**సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వద్ద విస్తృత ప్రచారం.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/30 ఆగస్టు/ అక్షరం న్యూస్:**

సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న 36 వేల మంది కాంట్రాక్టు కార్మికుల జీవితాలతో చెలగాట మాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం వెంటనే కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెంచాలని వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 12 న చలో ప్రజా భవన్ కు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కాంట్రాక్టు కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. జేఏసీ నాయకులు యాకూబ్ షా వలి , మల్లెల రామనాథం,భూక్య రమేష్, కందగట్ల సురేందర్, రవి మాట్లాడారు. శనివారం ఉదయం నుండి సాయంత్ర వరకు సింగరేణి ఏరియా , కార్పోరేట్ పని ప్రాంతాలలో కార్మికుల వద్ద విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. గత అనేక సంవత్సరాల నుండి కల్లబొల్లి మాటలు చెబుతూ కాంటాక్ట్ కార్మికులకు అన్యాయం చేస్తున్న పద్ధతిని వ్యతిరేకిస్తూ కాంట్రాక్టు కార్మికులకు వెంటనే కనీస వేతనం 26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి లాభాల్లో ఉందని ప్రకటించిన సింగరేణి యాజమాన్యం వెంటనే సింగరేణి అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్న కాంట్రాక్టు కార్మికులకి ఈ లాభాల బోనస్ లో ప్రతి కార్మికుడికి 20,000 చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 22 ని అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. కనీస వేతనాల అమలు సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ బుట్ట దాఖలు చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ పట్టనట్టుగా వివరిస్తున్నారని విమర్శించారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులు చేస్తున్న శ్రమ వల్లనే సింగరేణి సంస్థ రక్షించబడుతుందని అభివృద్ధి బాటలో నడుస్తుందని పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఉండమని వారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు గూగులోత్ సక్రాం, బంగి, రాణి, పద్మ, విజయ్ , గిరిబాబు తదితరులు పాల్గొన్నారు

# ముస్తాబాద్ లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసిన బీజేపీ నాయకులు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -30(అక్షరం న్యూస్ )**

బీహార్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన ఓటర్ అధికార యాత్రలో గురువారం మహ్మద్ రిజ్వీ ప్రధాని మోదీ తల్లిని దూషిస్తూ అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ముస్తాబాద్ మండల కేంద్రం లో బీజేపీ మండల అధ్యక్షులు సౌళ్ళ క్రాంతి ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ క్రమంలో పోలీసులు బీజేపీ నాయకులు దహనం చేస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా క్రాంతి మాట్లాడుతూ ఒక బాధ్యత గల ప్రతిపక్ష నాయకుడిగా ఉండి రాహుల్ గాంధీ మోడీ తల్లిపై దుర్భాశలాడడం సిగ్గు చేటన్నారు.గత 11 సంవత్సరాలుగా ఒక పేద తల్లి కొడుకు ప్రధానమంత్రి కుర్చీలో కూర్చుని.. సమర్థవంతమైన నాయకత్వంలో దేశాన్ని నిరంతరం ముందుకు తీసుకెళ్తున్న తీరును వారు సహించలేకపోతున్నారని. అన్నారు దేశ ప్రజలకు, మోదీకి తక్షణమే క్షమాపణ చెప్పకపోతే బీజేపీ కార్యకర్తలు దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ, జిల్లా కార్యదర్శి మీస సంజీవ్, కరెడ్ల మల్లారెడ్డి,కోల కృష్ణ,కస్తూరి కార్తీక్ రెడ్డి,బాధ నరేష్,చికోటి మహేష్,చిట్టినేని శ్రీనివాస్ రావు,మీస శంకర్, మీస శంకర్,నర్ర ప్రశాంత్ రెడ్డి,పెంజర్ల కళ్యాణ్, రాయం రాజు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా స్థాయిలో టాలెంట్ టెస్టుకు ఎంపికైన విద్యార్థులను అభినందించిన ఎంఈఓ

**ఓదెల/ పెద్దపల్లి ఆగస్ట్ 30(అక్షరం న్యూస్)**

తెలంగాణ స్టెమ్ సూపర్ స్టార్ చాలెంజ్ మ్యాథ్స్ అండ్ సైన్స్ టాలెంట్ టెస్ట్ 2025రాష్ట్రీయ ఆవిష్కార అభయాన్ కార్యక్రమంలో భాగంగా డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ పెద్దపెల్లి మండల స్థాయి గణిత మరియు సైన్స్ క్విజ్ క్లబ్ కోసం మండల స్థాయి టాలెంట్ టెస్ట్ శనివారం ఉదయం ఎంఆర్సి ఓదెల నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం రమేష్ పాల్గొని ప్రశ్నాపత్రాన్ని విడుదల చేశారు ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలు మోడల్ స్కూల్ మరియు కేజీబీవీ పాఠశాలల నుండి 6 నుండి 10వ తరగతి విద్యార్థులు 30 మంది టాలెంట్ టెస్ట్ లో పాల్గొనడం జరిగింది.

పోటీ పరీక్షలో పాల్గొన్న విద్యార్థుల నుండి ప్రాథమికోన్నత స్థాయిలో ఐదుగురు మరియు సెకండరీ స్థాయిలో ఐదుగురు విద్యార్థులను జిల్లా స్థాయిలో జరిగే టాలెంట్ టెస్ట్ కు ఎంపిక చేయడం జరిగింది.

వారి వివరాలు ప్రాథమికోన్నత స్థాయిలో

1. ఎం శ్రీకర్ పిఎం శ్రీ జడ్.పి.హెచ్.ఎస్ పొత్కపల్లి
2. టి సాక్షి పిఎంసి జెడ్పిహెచ్ఎస్ పొత్కపల్లి
3. వి దుర్గాప్రసాద్ జడ్పీహెచ్ఎస్ డి పి హెచ్ కనగర్తి
4. బి విశాల్ జెడ్ పి హెచ్ ఎస్ ఓదెల
5. సిహెచ్ శామ్యూల్ టి ఎస్ ఎం ఎస్ ఓదెల విద్యార్థులు ఎంపికైనారు

ఉన్నత స్థాయిలో

1. ఎస్ శ్రీ చరణ్ పీఎం శ్రీ జెడ్ పి హెచ్ ఎస్. పో త్కపల్లి
2. ఆర్ కళ్యాణి జెడ్ పి హెచ్ ఎస్ డి పి హెచ్ కనగర్తి
3. బి అరవింద్ జడ్పిహెచ్ఎస్ ఓదెల
4. కే వైష్ణవి పి.ఎం.శ్రీ జెడ్ పి హెచ్ ఎస్ పో త్కపల్లి



5. బి అవినాష్ టి ఎస్ ఎం ఎస్ ఓదెల

జిల్లాస్థాయిలో జరిగే గణిత మరియు సైన్స్ టాలెంట్ టెస్ట్ కు ఎంపికైన విద్యార్థులను మండల విద్యాధికారి శ్రీ ఎం రమేష్ అభినందించారు ఇట్టి కార్యక్రమంలో మండలంలోని ఉన్నత పాఠశాల ల గణిత మరియు సైన్సు ఉపాధ్యాయులు వి రామకృష్ణ డి అశోక్ సుమన్ రామచంద్రం రాము శ్రీనివాస్ సురేష్ పాల్గొని పరీక్ష నిర్వహించి జిల్లా టాలెంట్ టెస్ట్ కు ఎంపికైన విద్యార్థులను అభినందించారు

# అఖిలపక్ష నేతలతో ఓటరు జాబితాపై ఎంపీడీవో సమావేశం

**కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 30/అక్షరం న్యూస్:**

జమ్మికుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో టి.విజయ్ కుమార్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఓటర్ జాబితాను , ముసాయిదా పోలింగ్ స్టేషన్ జాబితా పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు. పింగళి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దొగ్గల భాస్కర్, సిపిఎం మండల కార్యదర్శి శీలం అశోక్, సిపిఐ మండల కార్యదర్శి గజ్జి ఐలయ్య, బీఎస్పీ పార్టీ అధ్యక్షులు దాసారపు మహేందర్ లు పాల్గొన్నారు.



# గణనాథులను దర్శించుకున్న బీసీ నాయకులు.

**బీసీ సిటిజన్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్.**

**ప్రధాన కార్యదర్శి సందేల వెంకన్న, రాష్ట్ర నాయకులు ఇప్పకాయల సాగర్.**

**కరీంనగర్/ హుజురాబాద్/ఆగస్టు 30/అక్షరం న్యూస్:**

హుజురాబాద్ మండలంలోని శనివారం రోజు పోతిరెడ్డిపేట గ్రామములో బీసీ కాలనీలో ఏర్పాటుచేసిన వినాయకుని గ్రామ పౌరుడు తెలంగాణ బీసీ సిటిజన్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, ప్రధాన కార్యదర్శి సందేల వెంకన్న సందర్శించి నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. పోతిరెడ్డి పేట గ్రామ ప్రజల విఘ్నాలను తొలగించి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో వర్ధిల్లునట్లు ఆ గణనాయకుడు ఆశీస్సులు అందించాలని ఆకాంక్షించి నారు. పోతిరెడ్డి పేట గ్రామ ప్రజల సౌభాగ్యమే తమకోరికని గణనాధుని వేడుకున్నారు. అదేవిధంగా గ్రామప్రజలందరూ కలిసిమెలిసి ఐకమత్యంగా జీవించి సమాజంలో అందరికీ ఆదర్శంగా నిలవాలని అభిప్రాయపడినారు.

ఈ కార్యక్రమములో ఫోరమ్ రాష్ట్ర నాయకులు ఇప్పకాయల సాగర్, రామ్ సారయ్య, శ్రీకాంత్ ముదిరాజ్, మాజీ ఉపసర్పంచ్ బొల్లె వేణి పోచయ్య, గాజుల హరీ, పాల్గొన్న బొల్లె వేణి అజయ్, కంకణాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల ను కాపాడుకుందాం

### మండల పరిషత్ అభివృద్ధి అధికారి, భద్రాచలం-నారాయణ

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగష్టు 30 /అక్షరం న్యూస్ :**
పట్టణంలో గల యమ్ పి పి, ఎస్ ఏంచేస్తునావు ఏ యమ్ సి కాలనీ పాఠశాల గత నాలుగేళ్లుగా మూతపడిన పాఠశాలను నేడు జిల్లా ఉన్నతాధికారుల యొక్క ఆదేశానుసారం మండల విద్యాశాఖ అధికారి రమ గారి ఆధ్వర్యంలో ఈరోజు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ నారాయణ ముఖ్య అతిధిగా విచ్చేసి వారి చేతుల మీదుగా పునః ప్రారంభించడం జరిగింది. ప్రారంభ సమావేశంలో యమ్ పిడిఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ను కాపాడుకోవాలని గుణాత్మక విద్యను బోధించే ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో ఉంటారని వారి సేవలు వినియోగించుకోవడం ద్వారా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాశాఖ అధికారి రమ మాట్లాడుతూ ఏఎంసీ కాలనీలోని పాఠశాలకు పూర్వ వైభవం తేవడానికి మండల విద్యాశాఖ నుంచి కృషి చేస్తామని జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి విద్యార్థులకు కావలసిన కనీస అవసరాలను ఏర్పాటు చేశామని మరియు ఇంకనూ కావలసిన వసతులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. తల్లిదండ్రులు, కాలనీవాసుల సహకారము మరియు భాగస్వామ్యంతో పాఠశాల ని అభివృద్ధి పరచాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాల నర్సారెడ్డి మాట్లాడుతూ పాఠశాల పునః ప్రారంభానికి కృషిచేసి సహకరించిన మండల విద్యాశాఖ అధికారి రమ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల అభివృద్ధికి కాలనీవాసులు సహకరించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఎస్ యన్ యమ్కొర్రాజుల కుట్ట కాంప్లెక్స్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఆర్ వెంకటేశ్వర్లు , ప్రజా సంఘాల నాయకులు అల్లాడి పౌల్ రాజు , జగదీష్ కాలనీ ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాస్,



ఉపాధ్యాయులు స్వాతి, ఆశాలత, సి ఆర్ పి రామకృష్ణ, కాలనీవాసులు సత్యవతి, జ్యోతి గార్లు పాల్గొన్నారు.

# దేశభాష లలో తెలుగు భాషకు ప్రత్యేక స్థానం...

**తెలుగు భాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది...**
**లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల కో డైరెక్టర్ మాగంటి సాయి సూర్య**
**తెలంగాణ సాహితీ భద్రాచలం శాఖ ఆధ్వర్యంలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు**

**భద్రాద్రికొత్తగూడెం /భద్రాచలం /ఆగష్టు30 /అక్షరంన్యూస్ :**
దేశభాషలలోనే తెలుగు భాషకు ఓ ప్రత్యేక స్థానం గుర్తింపు ఉన్నదని దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా తెలుగు భాషకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని అటువంటి భాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలకు డైరెక్టర్ మాగంటి సాయి సూర్య అన్నారు. శనివారం తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలంగాణ సాహితి భద్రాచలం శాఖ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రముఖ కవి తాతోలు దుర్గా చారి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలలో మాగంటి సాయి సూర్య మాట్లాడుతూ భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని తెలుగు భాష దినోత్సవం గా జరుపుకుంటున్నామని అన్నారు. తెలుగు భాష ఔన్నత్యాన్ని కథలుగా తల్లితండ్రులు చిన్ననాటి ఉండే పిల్లలకు నేర్పించాలని కోరారు. ప్రపంచ స్థాయిలో ఎన్ని భాషలు నేర్చుకున్న తెలుగు భాషను మరువరాదని అన్నారు. ఎందరో పండితులు విద్వాన్సులు తెలుగు భాషలో అనేక కథలు సాహిత్యాలు రచించి ప్రపంచంలోనే పేరుగాంచారని గుర్తు చేశారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల వ్యవస్థాపకులు మాగంటి సూర్యం తెలుగు భాష పరిరక్షణ కోసం ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారని



తెలుగు పండితులను విద్యాసంస్థల ఆవరణలో సత్కరించి తెలుగు భాష ఔదర్యాన్ని చాటారని గుర్తు చేశారు. పరభాష వ్యామోహం పడి తెలుగు భాషను విస్మరించరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాళ్ల బండి వాణిదేవి ప్రముఖ కవిత్రి చిట్టి లలిత తదితరులు పాల్గొని తెలుగు కవులను ఘనంగా సత్కరించారు

# దివ్యాంగులు అంటే ప్రత్యేక సామర్థ్యాలు కలిగిన వారు: కలెక్టర్

**భద్రాద్రి కొత్తగూడెం /ఆగష్టు 30 /అక్షరం న్యూస్ :**
దివ్యాంగులు అంటే అవయవాలు లోపం ఉన్నవారు కాదని, ప్రతి ఒక్క దివ్యాంగుడిలో ఏదొక ప్రత్యేక సామర్థ్యం ఉంటు-ందని, ఆ సామర్థ్యాలను గుర్తించి వారిని భవిష్యత్తులో రాణించేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్ సూచించారు. ఆనందఖని జెడ్పీహెచ్ఎస్‌లో సమగ్ర శిక్ష, ఆలింకో ఆధ్వర్యంలో 18ఏళ్ల లోపు దివ్యాంగుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక నిర్ధారణ శిబిరాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో జిల్లాలోని 17 మండలాలకు గాను, దివ్యాంగులు విద్యను అభ్యసించే నూతన భవిత కేంద్రాలను నిర్మించడం జరుగుతుందన్నారు. పాత భవనాలకు, టాయిలెట్లకు మరమ్మతులు, సాధారణ పాఠశాలలో కూడా దివ్యాంగులకు సంబంధించిన నూతన టాయిలెట్ల నిర్మాణం జరగడం ద్వారా దివ్యాంగులలో ఆత్మసర్యం పెరుగుతుందని చెప్పారు. వారు పై చదువుల్లో మరింత రాణించడానికి ఇది ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ దివ్యాంగుల శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని ఉచితంగా ప్రభుత్వం నుండి పరికరాలు ఉపకరణాలు పొందాలని తెలియజేశారు.
అసిస్టెంట్ కలెక్టర్ (-ట్రైని) సౌరబ్ శర్మ మాట్లాడుతూ దివ్యాంగులు వైకల్యం ఉందని అని బాధపడకుండా సంకల్పంతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. దివ్యాంగుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను, అవకాశాలను సద్వినియోగపరుచుకోవాలన్నారు. జిల్లా విద్యాధికారి బి. నాగలక్ష్మి మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరగనున్న దివ్యాంగుల శిబిరాన్ని అర్హులైన బాలలు అందరూ కూడా సద్వినియోగపరచుకోవాలని, ఈ శిబిరం ద్వారా దివ్యాంగులందరూ పరికరాలు ఉపకరణాలు పొందే అవకాశం ఉందని అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ ఎస్ కే. సైదులు, ప్లానింగ్ కో ఆర్డినేటర్ ఎన్. సతీష్ కుమార్, అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజు శేఖర్, ఆలింకో డాక్టర్స్ ప్రియా శర్మ,



వికాస్, ప్రధానోపాధ్యాయులు మంగీలాల్, ఉపాధ్యాయులు చెన్ను సురేష్ బాబు, శ్యామల, నాగేశ్వరరావు, ఐఈఆర్పీ శ్రీరామ్, సిద్దయ్య, సంతోష్, కనకదుర్గ , సతీష్, -మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# వరద తాకిడికి గురయ్యే పాఠశాలల పట్ల సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

### తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగష్టు 30 /అక్షరం న్యూస్ :**
రాష్ట్రంలో అధిక వర్షాలు కురుస్తున్నందున చాలా గ్రామాలలోవరదల దాటికి గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనుచున్నందున ఈపరిస్థితులను దృష్టిలో పెట్టుకొని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, వసతిగృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ, వరద తాకిడికి గురి అయ్యే పాఠశాలల పట్ల సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు అడ్లూరి లక్ష్మణ్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం రాత్రి హైదరాబాదు నుండి గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ అలుగు వర్షిని, గురుకులం ప్రిన్సిపాల్ సెక్రటరీ సీతాలక్ష్మి, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, డిడి ట్రైబల్ వెల్ఫేర్ దిలీప్ కుమార్ తో కలిసి రాష్ట్రంలోని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, ఆర్ సి ఓ గురుకులం, డిటిడిఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాఠశాలలలో చదువుతున్న గిరిజన విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ మరియు వారి బాగోగులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద తాకిడికి గురి అయ్యే గ్రామాలలో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ ఇన్స్టిట్యూషన్లలో చదువుతున్న పిల్లల పట్ల ప్రత్యేక రక్షణ చర్యలు తీసుకోవాలనిన్నారు. విద్యార్థినీ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు తప్పనిసరిగా ప్రతి ఇన్స్టిట్యూషన్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి పిల్లలందరికీ వైద్య పరీక్షలు చేయించాలని, వరద తాకిడికి గురి అవుతున్న గ్రామాలలో ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకులం కళాశాల, పాఠశాలలు ఉంటే పిల్లలను వేరే పాఠశాలలకు తరలించాలని, పాఠశాలలు కానీ వసతి గృహాలు కానీ పాతవి గనుక ఉంటే వాటిలో పిల్లలు వెళ్లకుండా చూడాలని, పాఠశాల, వసతిగృహాలు మరమ్మత్తులు మరియు కాంపౌండ్ వాల్స్ నిర్మాణం, విద్యుత్ సౌకర్యం, మంచినీటి సౌకర్యం, టాయిలెట్లు, బాత్రూమ్ లకు సంబంధించిన ప్రతిపాదనలు తయారుచేసి ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయానికి త్వరితగతిన పంపించాలని అన్నారు. ఈమధ్య ఎక్కువ శాతం గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నందున పిల్లలకు మెనూ ప్రకారం తాజా కూరగాయలతో వేడిగా ఉన్నప్పుడే ఆహారము అందించాలని, వంట చేసే సిబ్బంది పరిశుభ్రతను పాటించి వంటగదిని శుభ్రంగా ఉంచుకొని చాలా జాగ్రత్తగా వంటలు చేయాలని, హెచ్ఎం వార్డెన్, ఉపాధ్యాయులు వంట సిబ్బంది వండిన ఆహారాన్ని ముందుగా తిన్న తర్వాతనే పిల్లలకు సరఫరా చేయాలని, ఆహారం విషయంలో అలసత్వం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

తమరు సూచనలు ప్రకారము వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకొని వరద తాకిడికి గురి అవుతున్న గ్రామాలలోనీ ఆశ్రమ పాఠశాల, గురుకులం కళాశాల, పాఠశాల, వసతి గృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని,విద్యార్థుల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని, ప్రస్తుతం అన్ని పాఠశాలల్లో సౌకర్యాలు సమకూర్చామని, విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను పరిరక్షించేలా మెడికల్ ఆఫీసర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నామని, వరదల వలన ఏమైనా ఇబ్బందులు తలెత్తితే సమాచారం అందించడానికి ఐటీడీఏ కార్యాలయంలో వరదల కంట్రోల్ రూమ్ తో పాటు హెల్ప్ లైన్ డిస్క్ ఏర్పాటు చేశామని, గిరిజన విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణతో పాటు వారి చదువుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఐటీడీఏ ద్వారా ప్రత్యేక అధికారులు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, ఆర్ సి ఓ గురుకులం, ఎస్ సి ఆర్ పి లతో పర్యవేక్షణ చేయించి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని పిఓ మంత్రివర్యులకు తెలిపారు.
ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, ఏటీడీఓ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఓటర్ల జాబితా పై అఖిలపక్ష సమావేశం



**కరీంనగర్/హుజురాబాద్/ఆగష్టు 30/అక్షరం న్యూస్:**
హుజురాబాద్ మండలంలోని వివిధ రాజకీయ పార్టీ నాయకులతో ఎంపీడీవో తూర్పాటి సునీత సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఓటర్ లిస్టులో నమోదైన డ్రాప్ ఓట్లకు సంబంధించిన జాబితా పైన ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 31 వరకు తెలియజేయాలని ఆమె పార్టీ నాయకులకు తెలియజేశారు. ఈ సమావేశంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కొండల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సొల్లు బాబు, డిఎస్పి నాయకులు రామ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## టేకుర్తి గ్రామంలో మహిళా దారుణ హత్య



**కరీంనగర్/ఇల్లందకుంట/ఆగష్టు 30/అక్షరం న్యూస్:**
మండలంలోని టేకుర్తి గ్రామంలో శనివారం రాత్రి ముద్ర పోయిన తిరుమల (29) అనే మహిళ ను గొంతు కోసి దారుణ హత్య చేశారు. సమాచారం అందుకున్న జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. మహిళా హత్యకు కుటుంబ తగాదాలే కారణమని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు.

## అభివృద్ధి పనులు వేగంగా, నాణ్యతతో చేపట్టాలి

### - మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య



**ఖమ్మం/ఆగష్టు 30 /అక్షరం న్యూస్ :**
ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు వేగంగా, నాణ్యతతో చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని మున్సిపల్ కమిషనర్ ఛాంబర్‌లో కమిషనర్ అభిషేక్ అగస్త్య ఇంజనీరింగ్ అధికారులతో అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఖమ్మం నగరం హైదరాబాద్, వరంగల్ మహానగరాలకు ధీటుగా ఎదుగుతోందన్నారు. నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అభివృద్ధి పనులు విస్తరించాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. నగరంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు, సీసీ రోడ్లు, పబ్లిక్ టాయిలెట్లు, పార్కులు ఇప్పటికే చాలా వరకు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయన్నారు. భవిష్యత్తు అవసరాల కోసం మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ప్రతి డివిజన్‌లో ఏఏ పనులు జరుగుతున్నాయి, ఎంత వరకు పూర్తయ్యాయి, ఇంకా పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలపై ఇంజనీరింగ్ అధికారులతో కమిషనర్ సమగ్రంగా చర్చించారు. ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పనులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఈఈ, డిప్యూటీ ఈఈ, ఏఈలు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం/ఆగష్టు 30 /అక్షరం న్యూస్ :**
ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖకు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు- అందించిన కుటు-ంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటు-ంబ సభ్యులతో ఆనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఏసీపీ మహేష్, ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, ఆర్ఐ కామరాజు, సురేష్, పోలీస్ అసోసియేషన్ ఇంచార్జి అధ్యక్షుడు వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ బకాయిలు వెంటనే చెల్లించాలి

### - సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**ఖమ్మం/ఆగష్టు 30 /అక్షరం న్యూస్ :**
ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు- ఆసుపత్రులకు ఇవ్వాల్సిన రూ. 25 కోట్ల ఆరోగ్యశ్రీ బకాయిలను వెంటనే చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాలుగా బకాయిలు పేరుకుపోవడంతో ఆగస్టు 31 నుండి ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేస్తామని హాస్పిటల్ ప్రకటించి వారాలు గడిచినప్పటికీ ప్రభుత్వం ఇంతవరకు స్పందించకపోవడం ప్రజారోగ్యం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. వర్షాలు, వరదలు, మేటవేసిన పారిశుద్ధం వలన ఈగలు, దోమలు, ప్రబలి ప్రజలు డెంగీ జ్వరాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోతే పేదలకు దిక్కు ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, బస్తీ దవాఖానాలు, పల్లె దవాఖానాలలో మందులు లేవన్నారు. రోగులు వెళితే వైద్యులు మందులు రాస్తున్నారని, ప్రజలు బయట కొనుగోలు చేయాల్సి వస్తుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించాలని, ప్రాథమిక బస్తి, పల్లె దవాఖానాలకు మందులు సరఫరా చేయాలని నున్నా డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# 65 లక్షలు కాదు ఇంకా 80 లక్షలైనా పెట్టి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా ఎమ్మెల్యే విజయరమణారావు



**ఓదెల /పెద్దపల్లి ఆగస్టు 30(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని హరిపురం గ్రామంలో 65 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు స్కూలు పడారి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే విజయ రమణారావు 10 లక్షలతో స్కూల్ పడారి నిర్మాణానికి అదేవిధంగా 55 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు మరియు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ హరిపురం గ్రామం అభివృద్ధి చేసే బాధ్యత నాది అని నేను చెప్పిన వ్యక్తికి ఓటేసే బాధ్యత మీది అని అన్నారు హరిపురం గ్రామం అంటే నాకు ప్రత్యేక అనుబంధం కలిగిన ఒక గ్రామం అని ప్రతి ఇంటికి సిసి రోడ్డు వేసే బాధ్యత నాది అని ఇంకా 60 కాదు 80 లక్షలైనా పెట్టి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని అన్నారు

**గ్రామంలో రైతు రుణమాఫీ అయిన సంఖ్య**

ఒక హరిపురం గ్రామంలో114 మంది రైతులకు కోటిన్నరపై చిలుకు రుణమాఫీ అయిందని అదేవిధంగా అదే రైతులు మళ్లీ తిరిగి రుణం పొందాలని అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట కట్టుబడి సన్నబడ్లకు బోనస్ ఒక హరిపురం గ్రామంలోనే 30 లక్షల 75 వేల 750 రూపాయలు ఒక హరిపురం గ్రామానికి రావడం జరిగిందని అన్నారు

**రైతు భరోసా తీసుకుంటున్న రైతులు**

హరిపురం గ్రామంలో 582 మంది రైతులు రైతు భరోసా ఎకరాకి వెయ్యి రూపాయలు తో కలిపి 6000 తీసుకున్న రైతులు ఉన్నారని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు కట్టుబడి మాట తప్పని మడమ తిప్పని వ్యక్తిగా సీఎం రేవంత్ రెడ్డి చరిత్ర సృష్టించారని అన్నారు అదేవిధంగా బోనస్ రైతు రుణమాఫీ మహిళలకు ఫ్రీ బస్ ఇస్తున్నామని అన్నారు అదేవిధంగా కేవలం తొమ్మిది రోజుల్లో 9000 కోట్లు రైతు ఖాతాలో వేసి చరిత్ర సృష్టించిన సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు దాన్యం ఎలాంటి కటింగ్ లేకుండా కొనుగోలు చేసిన ఘనత మీ విజ్ఞనని ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో ఖాతాల్లో డబ్బులు జమ చేశామని అన్నారు

**హరిపురం గ్రామంలో ఉచిత కరెంటు పొందుతున్న కుటుంబాలు**

హరిపురం గ్రామంలో దాదాపు 240 వరకు కరెంటు మీటర్లు ఉంటే అందులో 200 మీటర్లకు ఫ్రీ కరెంటు వస్తుందని ఇది రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకంలో ఒక గొప్ప పథకమని అన్నారు

**గ్రామానికి రోడ్డు సౌకర్యాలు**

కొలనూరు నుండి ఓదెల వరకు డబల్ రోడ్డు నిర్మాణానికి మంజూరు ఇచ్చామని అతి త్వరలోనే అది మంజూరు అయిన వెంటనే పనులు చేపడతామని అదేవిధంగా హరిపురం నుండి కనగర్తి వరకు. 4 లక్షలతో రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని అన్నారు

**రైతు బీమా కింద పదిలక్షల**

గ్రామంలో ఇద్దరికి రైతు బీమా 10 లక్షలు వర్తింప చేయడం జరిగిందని కొత్త రేషన్ కార్డు 26 మంజూరు అయ్యాయని వాటికి ఇంకొక 25 యాడ అయ్యాయని వాటితో మొత్తం 51 రేషన్ కార్డు ఇవ్వడం జరిగిందని ఇక ఏమైనా ఉంటే వాటిని కూడా స్థానిక తాసిల్దార్ తో మాట్లాడి ఇప్పించే బాధ్యత మాదని అన్నారు ఇంకొక 10 కార్డులు పెండింగ్లో ఉన్నాయని వాటిని కూడా త్వరలో పరిష్కరిస్తామని అన్నారు కొత్త రేషన్ కార్డులు ఇచ్చి ప్రతి లబ్ధిదారుడికి సన్నబియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దేనని అన్నారు

**మహిళా గ్రూపులో ఉన్న ప్రతి మహిళకు కుటుంబ భద్రత కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం**

గత ప్రభుత్వం అభయస్థం స్కీమును రద్దు చేసి మహిళలను అనేక ఇబ్బందులు పెట్టిందని మా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు మళ్లీ అభయాస్తాం స్కీం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అదే విధంగా ప్రతి మహిళకు ఇన్సూరెన్స్ చేయించి వారి కుటుంబానికి భద్రత కల్పిస్తున్నామని మహిళా సంఘాలకు ఐదు లక్షలకు వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామని అదేవిధంగా మహిళా సంఘంలో ఉన్న ప్రతి ఒక్కరికి రెండు నాణ్యమైన చీరలు ఇచ్చేందుకు ఆలోచన చేస్తున్నామని తప్పకుండా మంచి చీరలు ఇస్తామని గత ప్రభుత్వం ఇచ్చిన చీరలు నాణ్యత లేకపోవడంతో పక్షులకు బెదురు పెట్టుకోవడానికి పనికి వచ్చాయి తప్ప ఎవరు కూడా వాటిని కట్టుకోలేదని అన్నారు మా ప్రభుత్వం మంచి ఆలోచనతో నాణ్యమైన చీరలు ఇచ్చేందుకు ఆలోచన చేస్తుందని తప్పకుండా అది అందజేస్తామని అన్నారు అదేవిధంగా మహిళా సంఘాలను బస్సుల యజమానులను చేశామని ప్రతి మహిళ



కోటీశ్వరులు కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు

**గ్రామస్తుల కోరిక మేరకు గ్రామంలోకి బస్సు**

గ్రామస్తుల కోరిక మేరకు గ్రామానికి బస్సు వచ్చేందుకు పై అధికారులతో మాట్లాడి తప్పకుండా బస్సు వచ్చేందుకు కృషి చేస్తానని భరోసా కల్పించారు ఇదే స్ఫూర్తితో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అదేవిధంగా ప్రత్యేక గ్రామం ఆదర్శవంతమైన గ్రామాలను కావాలని నా ఉద్దేశమని గ్రామంలో ఉన్న ప్రజలు ఏ ఒక్క దానికి కూడా అవస్థలు పడవద్దు అని అన్నారుఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల సరూప. ఎంపీడీవో టీ తిరుపతి గ్రామ స్పెషల్ ఆఫీసర్ సునీత పంచాయతీ రాజ్ ఏఈ సచిన్ హౌసింగ్ ఏఈ వసంత తోపాటు మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ ధర్మకర్తలు కట్కూరు సమ్మిరెడ్డి ఈరవీనా రవి తోపాటు మాజీ మార్కెట్ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ గోపు నారాయణరెడ్డి విజయేందర్ రెడ్డి ఆకుల మహేందర్ బైరి రవి మధు యాదవ్ రామస్వామి శ్రీను శ్రీనివాస్ గౌడ్ బిక్షపతి తో పాటు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు

# రైతు సంఘం రాష్ట్ర నాయకులుగా కట్టయ్య ఎన్నిక



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 30/అక్షరం న్యూస్ :-**

ఇటీవల మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో జరిగిన అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేస్) ప్రధమ రాష్ట్ర మహాసభలలో మండలం లోని ఉప్పరపల్లి గ్రామం కు చెందిన ఆవుల కట్టయ్య రాష్ట్ర కార్య వర్గ సభ్యులు గా ఎన్నికయ్యారు.దేశ వ్యాపిత%శీ% గా సుమారు లక్ష సభ్యత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్న సంఘం తన మహాసభలను జరుపుకుంది.33 మందితో మహాసభ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. ఈ మహాసభలలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గత 15 సంవత్సరాలుగా జిల్లా రాష్ట్ర ఆలిండియా స్థాయి రైతాంగ పోరాటాలలో చురుకుగా కీలకంగా పనిచేస్తున్న కట్టయ్య రాష్ట్ర కార్యవర్గం లో కి ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మోడీ సర్కార్ అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై తమ సంఘం సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు.సంయుక్త కిసాన్ మోర్చా( ఎస్ కే యం) ఆధ్వర్యంలో జరుగుతున్న దశల వారి రైతాంగ పోరాటాలకు కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్పదని ఆయన హెచ్చరించారు.రైతాంగానికి రాతపూర్వకంగా హామీలు ఇచ్చిన మోడీ ప్రభుత్వం వాటి అమలులో శ్రద్ధ చూపటం లేదని విమర్శించారు. వ్యవసాయ మార్కెట్ల చట్ట సవరణము ముసాయిగా, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా( సిసిఐ) చే రైతు పంటను కొనుగోలు చేపట్టకుండా ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పటం తదితర రైతాంగ వ్యతిరేక విధానాలపై పోరాటాలు తీవ్రతరం చేయాలని అన్నారు. రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న యూరియా కొరత మోడీ ప్రభుత్వ వైఫల్యమైన అని ఆరోపించారు.421 హామీలు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో చేతులెత్తేసిందని ఆరోపించారు.హామీల అమలు కోసం రైతాంగం ప్రజానీకం పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన కోరారు. ఇదే అంశాలపై రాష్ట్ర మహాసభలు తీర్మానాలు చేయడం జరిగిందని వాటి అమలుకు పూనుకోవాలని రైతాంగానికి పిలుపునిచ్చారు. తమ ఎన్నికకు సహకరించిన వారందరికీ ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# విలువిద్య క్రీడలో బంగారు పతకం సాధించడం అభినందనీయం

**... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఆర్చరీ క్రీడాకారిణిని సన్మానించిన జిల్లా కలెక్టర్**

**పేద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు-30 అక్షరం న్యూస్**

విలువిద్య క్రీడలో అంతర్జాతీయ స్థాయిలో జరిగిన పోటీలలో బంగారు పతకం సాధించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ఆర్చరీ క్రీడాకారిణి తానిపర్తి చికితను ప్రశంసించారు.

శనివారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తన చాంబర్ లో ఆర్చరీ క్రీడాకారిణి తానిపర్తి చికితను సన్మానించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన తానిపర్తి చికిత కెనడా వేదికగా జరిగిన విన్ని పెగ్ 2025 వరల్డ్ యూత్ ఛాంపియన్ షిప్ ఆర్చరీ పోటీల్లో అండర్ 21 మహిళల కాంపౌండ్ విభాగంలో 20 వయసు గల తానిపర్తి చికిత అగ్రశ్రేణి క్రీడాకారులను మట్టి కరిపించి స్వర్ణ విజేతగా నిలిచి భారతదేశ మొదటి మహిళా కాంపౌండ్ ఆర్చర్ గా సరికొత్త చరిత్ర సృష్టించడం మనందరికీ గర్వ కారణమని అన్నారు. తానిపర్తి చికిత సాధించిన విజయం జిల్లాలోని యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచి మరింత ఎత్తు అయిన శిఖరాలను అధిరోహించేందుకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు



క్రీడాకారిణి భవిష్యత్తులో ఆర్చరీ లో ఒలంపిక్స్ లో కూడా రాణించి భారత దేశానికి, పెద్దపల్లి జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలని అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు తోడ్పాటు జిల్లా యంత్రాంగం తరపున అందిసా_మని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్,ఆర్చరీ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సెక్రటరీ కొమురోజు శ్రీనివాస్ , పెద్దపల్లి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ముస్త్యాల రవీందర్ సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ సెక్రటరీ అమెరిశెట్టి తిరుపతి , కుమార్ , సుల్తాన్పూర్ గ్రామస్తులు ,పాల్గొన్నారు.

# మహా అన్నదాన కార్యక్రమం

## మంచి మనసుతో ముందుకు వచ్చిన అన్నదాతలు






**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 30/అక్షరం న్యూస్ :**

-కేసముద్రం మున్సిపాలిటీ అమీనాపురం గ్రామం బీసీ కాలనీ లొ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో మహా అన్నదాన బంతిలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కమిటీ వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది కొండంత పండుగ జరుపుకునే విగ్నేశ్వరుని చతుర్థి మహోత్సవాలలో భాగంగా ఈ ఏడాది అన్నదాతలుగా ముందుకొచ్చినటువంటి( మాజీ ఎంపిటిసి డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు ) అంబటి లక్ష్మి -మహేందర్ రెడ్డి, కొనకటి ఉమా - మధుసూదన్ రెడ్డి, చందా పట్ల ఉషారాణి- కవిత లు అన్నదాతలుగా ముందుకు వచ్చి విగ్నేశ్వరుని భక్తులకు అన్నదానం చేసినందుకు ఆ యొక్క విగ్నేశ్వరుని ఆశీస్సులు ఉండాలని ఈ సందర్భంగా కమిటీ వారు కోరుకున్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నవారు భక్తులు,గణేష్ ఉత్సవ కమిటీ కమిటీ సభ్యులు ఉన్నారు.

# అక్షరం న్యూస్ ఎఫెక్ట్....

## హనుమంతుని పేటలో రుణాల గోల్ మాల్ పై సిసికి మెమో జారీ

**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 30 అక్షరం న్యూస్‌బీ**

పెద్దపల్లి మండలం హనుమంతుని పేట గ్రామంలో స్వశక్తి సంఘాల రుణాల గోల్మాల్ పై సంబంధిత కమ్యూనిటీ కోఆర్డినేటర్ సిసి సతీష్ పర్యవేక్షణ లోపంపై ఆయనకు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి కాళిందినీ మెమో జారీ చేశారు."స్వశక్తి సంఘాల పేరుతో రుణాలు"ఓ వివో ఏ నిర్వాకం"పేరుతో గత జులై నెల 26వ తేదీన అక్షరం దినపత్రికలో సమగ్ర వార్తా కథనం వెలువడింది. ఈ వార్తకు స్పందించిన జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారిని కాళిందినీ సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేశారు. దీని ప్రకారం గ్రామంలో ఉన్న వివోఏ కలీం


స్వశక్తి సంఘాల పేరుతో బ్యాంక్‌లో రుణాలు

పరిధిలో గల స్వశక్తి సంఘాల బ్యాంకు రుణాలు, లావాదేవీలపై ఆడిట్ అధికారులతో ఆడిట్ నిర్వహించారు. సుమారు 46 లక్షలు వరకు స్వశక్తి సంఘాలకు సంబంధించిన డబ్బులు వివో ఏ కలీం తీసుకున్నట్టు సభ్యులు అధికారులకు తెలియజేశారు. అయితే ఒక నలుగురు ఐదుగురు తప్ప మిగతా వారికి అందుకు సంబంధించిన ఆధారాలు ఏమి లభించలేదని అధికారులు తెలిపారు.

ఈ విషయంలో సంబంధిత కమ్యూనిటీ కోఆర్డినేటర్ సతీష్ పర్యవేక్షణ లోపం స్పష్టంగా ఉందని అధికారులు గుర్తించారు. విచారణ అధికారులు ఇచ్చిన నివేదిక మేరకు సీసీ సతీష్ కు మేమో జారీ చేసినట్టు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి తెలిపారు.ఎవరైతే రుణాలు తీసుకున్నారు వారు విధిగా వాయిదాలను చెల్లించాలని లేనిపక్షంలో శాఖ పరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని డిఆర్డిఓ హెచ్చరించారు.

# వీధిలైట్లు లేక చిమ్మ చీకట్లో కాలనీలు

## ఎగొడిశాల వెంకన్న సిపిఎం పార్టీ మండల కార్యదర్శి



**మహబూబాబాద్/కేసముద్రం /ఆగస్టు 30/అక్షరం న్యూస్ :-**

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో నీ గిర్ని తండా,ఎన్టీఆర్ నగర్, ఎర్రగడ్డ,కట్టు కాలువలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిషాల వెంకన్న మండల కమిటీ సభ్యులు జల్లే జయరాజు పర్యటించిన అనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిషాల వెంకన్న మాట్లాడుతూ గత మూడు నెలల నుండి వివిధ కాలనీల్లో వీధిలైట్లు లేక చిమ్మ చీకట్లో ప్రజలు ఉంటున్నారని అన్నారు.వర్షాకాలం లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సైడ్ కాలువల వెంబడి దోమల మందు పిచికారి చేయాలని రోడ్లపై కాలనీల్లో మురికి నీరు నిలిచిన చోటల్లా బీజింగ్ పౌడర్ చల్లాలని అదేవిధంగా రోడ్ల పక్కన కార్మికులు తొలగించిన గడ్డి చెట్లను తొలగించకపోవడం వల్ల అందులో తేళ్లు పాములు చేరే అవకాశం ఉందని తక్షణమే గడ్డిని చెట్లను తొలగించాలని, ఆయా కాలనీల్లో ఖాళీ స్థలాల్లో విపరీతంగా చెట్లు పెరిగి పందులు పాములకు నివాసస్థలంగా మారిందన్నారు అట్టి స్థలాల యజమానులకు మునిసిపాలిటీ అధికారులు నోటీసులు ఇచ్చి యజమానులచే చెట్లను తొలగించాలని కోరారు.గతంలో ఎర్రగడ్డలో అధికారులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల కరెంటు స్తంభం నడి మధ్యలో నుండి సిసి రోడ్డు పోయడం వల్ల అక్కడి ప్రజలు రాకపోకలకు ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే కరెంటు స్తంభాన్ని తొలగించాలని అన్నారు. మున్సిపాలిటి పరిధిలో మెయిన్ రోడ్ల వెంబడి వీధిలైట్లు లేక వాహనదారులు, ప్రయాణికులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీలో రోడ్ల వెంబడి లైట్లు వేయాలని మునిసిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని అధికారులను కోరడమైనది. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ఆంగోత్ హేమ, భద్రమ్మ,తరుణ్,వెంకటేష్, రాజు,లక్క, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# గణపతి నిమర్జనానికి పకడ్బంది ఏర్పాటు..

**ఎలాంటి అవాంఛ సంఘటనలు చోటు ఇవ్వకూడదు**

**ప్రశాంతంగా, సౌకర్యంగా గణేష్ నిమర్జనం నిమర్జనానికి ప్రజలందరూ సహకరించాలి**

**పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు**




**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 30 అక్షరం న్యూస్**

ఎంతో నిష్టతో నవరాత్రులు పూజలు అందుకున్న గణనాథుని నిరమర్జనానికి పెద్దపల్లి పట్టణంలోని ఎల్లమ్మ గుండమ్మ చెరువు వద్ద తగు ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్, పోలీస్ యంత్రాంగంతో మరియు స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు గ మాట్లాడుతూ తొమ్మిది రోజులు భక్తి శ్రద్ధలతో పూజలు అందుకున్న గణపతి నిమర్జనానికి పకడ్బందీగా ఏర్పాట్లను చేస్తున్నామని అన్నారు. పెద్దపల్లి ప్రాంత ప్రజలు సకాలంలో ఒక క్రమ పద్ధతి పద్ధతి పాటించి నిమర్జన ప్రక్రియను పూర్తి చేసుకుంటూ అధికారులకు సహకరించాలని కోరారు. ఎలాంటి అవాంఛ సంఘటనలకు తావివ్వకుండా భక్తి శ్రద్ధలతో నిమర్జనం జరుపుకోవాలని తెలిపారు. అధికారులు మరియు పోలీస్ యంత్రాంగం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ గణేష్ నిమర్జనం సాఫీగా సాగే విధంగా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎ.సి.పి గజ్జి కృష్ణ, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఎ.ఈ సతీష్, సి.ఐ ప్రవీణ్, ఎస్సై లక్ష్మణ్ రావు, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సన్న వడ్ల బోనస్ డబ్బులు ఏమైనయ్?

**యూరియా కోసం ఆగని అన్నదాతల ఆందోళన పట్టింపులేని కాంగ్రెస్ సర్కార్.**

**సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి**



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 30/అక్షరం న్యూస్ :-**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇస్తానన్న సన్న వడ్ల బోనస్ డబ్బులు ఏమయ్యాయని ధన్నసరి సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావొస్తున్నా కొందరు రైతులకే బోనస్ ఇచ్చి చేతులు దులుపుకుందని విమర్శించారు.రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ వారిని నట్టేట ముంచుతున్నదన్నారు. 6 గ్యారంటీల్లో ఒక్క ఆర్టీసీ తప్ప ఏది అమలు కాలేదన్నారు. ఇదేనా ప్రజా పాలన అంటూ ఎద్దేవా చేశారు.తెలంగాణ సోయి లేని కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలకులు రైతులకు అవసరమైన దాంట్లో సగం యూరియా కూడా సరఫరా చేయకుండా.వచ్చిన యూరియానూ కొందరు నేతల అండతో బడాబాబులు నల్లబజారులో అమ్ముకుంటూ రైతులను గోస పెడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు తిండీ తిప్పలు మాని, పొలాలను, పిల్లలను వదిలేసి ఎరువుల కేంద్రాల వద్ద పడిగాపులు పడినా రోజుల తరబడి పడిగాపులు పడి కోపం కట్టలు తెంచుకుని, రోడ్డెక్కి ధర్నాలు చేసినా కాంగ్రెస్ ప్రభుత్వంలో పట్టించుకునే నాథుడే కరువు అయ్యాడు.పంటలకు సరిపడా యూరియా సరఫరా చేయలేని దద్దమ్మలు బీజేపీ, కాంగ్రెస్ సన్నాసులు అన్ని ప్రకటనలో తెలిపారు.

## అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నియామకమైన సందర్భంగా పలువురి నాయకులకు సన్మానం






**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 30/అక్షరం న్యూస్ :**

-మహబూబాబాద్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సబ్ స్టేషన్ తండా( ఎస్టి కాలనీ)కి చెందిన బాదావత్ పవన్ కళ్యాణ్ నాయక్ నియమితులైన సందర్భంగా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,డిసిసి ఉపాధ్యక్షుడు అంబాటి మహేందర్ రెడ్డి,ట్రాన్స్పోర్ట్ అథారిటీ మహబూబాబాద్ జిల్లా నెంబర్ రావుల మురళీ, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్, తదితర నాయకులు పవన్ కళ్యాణ్ నాయక్ ను శాలువతో సత్కరించి అభినందలు తెలిపారు.

## పెండింగ్లో ఉన్న 8700 కోట్ల ఫీజులను

# విడుదల చేయాలి



**ఏబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్**

**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 30 అక్షరం న్యూస్**

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని గురుకులాల్లో మెరుగైన వసతి కల్పించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో స్థానిక సిరి ఫంక్షన్ హాల్ లో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని విద్యార్థులకు రావలసిన ఫీజులను 8700 కోట్లను పెండింగ్ లో పెట్టిందని తద్వారా విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లాలంటే కళాశాల యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలని విదార్థుల దగ్గరి నుండి వసూలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు స్థానికంగా ఉన్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం చాలా బాధాకరమని అన్నారు అనుమతులు లేకుండా ప్రవేట్ కార్పోరేట్ పాఠశాలలు నడుస్తున్నాయని అదేవిధంగా ఇష్టానుసారంగా నియమ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలలకు కళాశాలలకు పర్మిషన్ లు ఇస్తున్నారని తెలియజేశారు జిల్లా వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ హాస్టల్ లో వసతులు సరిగా లేని కారణంగా అద్దె భవనంలో విద్యార్థులు ఇరుకిరుకు గదుల్లో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు మెస్,కాస్మోటిక్ ఛార్జీలు పెంచలేదని తద్వారా నాణ్యమైన భోజనం అందడం లేదని దీనికి ప్రభుత్వ వైఫల్యంమే కారణమని ఆరోపించారు పరిసరాల్లో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకులాల్లో టీచింగ్-నాన్ టీచింగ్ సిబ్బంది లేని కారణంగా విద్యార్థులే పాఠాలను చదువుకోవాల్సిన దౌర్భాగ్యమైన స్థితికి దిగజార్చింది దీనితోపాటు గురుకుల లో నిత్య కృత్యంగా మారిన ఫుడ్ పాయిజన్ లను అరికట్టలేక పోయిందని అధికారులు మంత్రులు పేపర్ల ప్రకటనలకే తప్ప సమస్య పరిష్కారం జరిగిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. మత్తుమాదకద్రోగాలు గంజాయి విచ్చలవిడిగా పాఠశాలలో కళాశాలల కేంద్రంగా పెరిగిపోతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, విద్యార్థులను పట్టించుకునే బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు. అదేవిధంగా సకాలంలో ఫీజులు అందని కారణంగా కొన్ని ప్రైవేటు కళాశాలలో డిగ్రీ కళాశాలలో మూసివేసిన వైనం చోద్యం చూస్తుంది ఈ ప్రభుత్వం. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి వెంటనే మొండి బకాయలను విడుదల చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది అని అన్నారు. అనుమతులు లేకుండా నడుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై అధికారులు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు విద్యను పూర్తిగా వ్యాపారంగా మారుస్తున్న యాజమాన్యాలపై చట్ట రిత్య చర్యలు తీసుకొని గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే విద్యా సంస్థలను విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. లేనిపక్షంలో ధర్నాలు ఉద్యమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. అసెంబ్లీ ముట్టడించడానికైనా వెనకడుగు వేయబోమని రాష్ట్ర ముఖ్యమంత్రిని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్, నగర కార్యదర్శి అజయ్ ఎస్ఎఫ్టి స్టేట్ కో-కన్వీనర్ మారం సందీప్,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుకు ఇరు వైపులా ఎత్తైన మొక్కలను నాటాలి

**... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**7 రోజులలో 40 వేల మొక్కల అవెన్యూ ప్లాంటేషన్ పూర్తి చేయాలి**

**వనమహోత్సవం కార్యక్రమం పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు-30 అక్షరం న్యూస్**

జిల్లాలోని రోడ్లకు ఇరు వైపులా ఎత్తైన మొక్కలు నాటి గ్రీనరీ పెంచాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి వన మహోత్సవం కార్యక్రమం పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి వన మహోత్సవ కార్యక్రమం క్రింద జిల్లాలో గ్రీనరీ పెంచేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే 7 రోజులలో జిల్లా వ్యాప్తంగా ఉన్న రోడ్లకు ఇరు వైపులా 40 వేల వరకు ఎత్తయిన మొక్కలు నాటాలని కలెక్టర్ సూచించారు.మొక్కల సంరక్షణ కోసం సహాయ కర్ర, టీ గార్డ్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ లో మొక్కలకు రెగ్యులర్ గా నీటి సరఫరా జరిగేలా చూడాలని అన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ లో మొక్కలు ఎండి పోతే వెంటనే రిప్లేస్ చేయాలని అన్నారు. మొక్కల సంరక్షణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అధికారులపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జిల్లా అటవీ అధికారి శివయ్య, డిపిఓ వీర బుచ్చయ్య , ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు ఇప్పిస్తామని జరిగే మోసాల పట్ల ప్రజలు

# అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ప్రస్తుతం ఎటువంటి ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగాల భర్తీ చేయడం లేదు**

**దళారులను నమ్మి ఎవరు డబ్బులు చెల్లించ వద్దు**



**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు-30 అక్షరం న్యూస్**

ఉద్యోగాలు ఇప్పిస్తామని జరిగే మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుతం జిల్లాలోని ఏ ప్రభుత్వ శాఖ పరిధిలో ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ పద్ధతులలో నియామకాలు జరగడం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం ఒకవేళ వివిధ అవసరాల పై తాత్కాలిక ప్రాతిపదికన ఔట్ సోర్సింగ్ లేదా కాంట్రాక్ట్ పద్ధతులలో నియామకాలు చేపడితే కలెక్టర్ ఆధ్వర్యంలో అర్హతలు పరిశీలించి, పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతులలో ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని కొంతమంది దళారులు అమాయకుల వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమకు సమాచారం అందిందని, నియామక ప్రక్రియలో డబ్బుకు, సిఫార్సులకు ఎక్కడ ఆస్కారం ఉండదని, ప్రజలు ఎవరు అనవసరంగా దళారులను నమ్మి మోసపోవద్దని, అనవసరంగా డబ్బును కోల్పోవద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సెప్టెంబర్ 7 లోపు వివిధ శాఖల సంపూర్ణ సమాచారం అందించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**డి.ఎం.ఎఫ్.టి బేస్ లైన్ సర్వే పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు-30 అక్షరం న్యూస్**

సెప్టెంబర్ 7 లోపు వివిధ శాఖల సంపూర్ణ సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష డి.ఎం.ఎఫ్.టి బేస్ లైన్ సర్వే పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి డి.ఎం.ఎఫ్.టి బేస్ లైన్ సర్వేలో భాగంగా విద్యాశాఖ, ప్రణాళిక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా ఆసుపత్రి, వ్యవసాయ శాఖ, హౌసింగ్, పశు సంవర్ధక శాఖ పరిధిలో జరుగుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, వివిధ అంశాలతో కూడిన సంపూర్ణ సమాచారం వివరాలను సెప్టెంబర్ 7 లోపు అందించి బుక్ లెట్ తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఈ ఈ ఇంట్రా గంగాధర శ్రీనివాస్, డి డబ్ల్యు ఓ వేణుగోపాల్, హౌసింగ్ పీడీ రాజేశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 2.55 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే





**ఓదెల/పెద్దపల్లి ఆగస్ట్ 30 (అక్షరం న్యూస్)**

కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోటే గ్రామాల అభివృద్ధి జరుగుతాయని ప్రతి ఒక్క గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు అన్నారు. ఈ సందర్భంగా ఓదెల మండలంలోని ఉప్పరపల్లి గోపాలపల్లి కొలనూరు గ్రామాలలో అంతర్గత సిసి రోడ్లు ఇందిరమ్మ ఇల్లు స్కూల్ పడారి నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో ఎమ్మెల్యే ఘనంగా సన్మానం చేసి గజమాల ను ఘనంగా వేసి సన్మానించారు అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూపేదల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు 10 ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ఇల్లు, రేషన్ కార్డులు ఇవ్వకుండా పేదలను వంచించిందిని 18 గంటలు ప్రజల కోసమే పనిచేస్తున్నా అని అన్నారకోట్ల రూపాయలు వెచ్చించి గ్రామాలను పట్టు బొమ్మలుగా తయారు చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు లాంటి హామీలను నెరవేర్చమని తెలిపారుఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు వ్యవసాయ మార్కెట్ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్లు, డైరక్టర్లు మాజీ ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు మహిళలు, పలు గ్రామాల ప్రజలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహా కాల గణపతి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

### - ముఖ్య అతిథిగా జాటో హరీష్ నాయక్

**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 30/అక్షరం న్యూస్ :-**





కేసముద్రం మున్సిపాలిటీ పరిధి బ్రహ్మంగారి తండాలో శ్రీ మహా కాల గణపతి అసోసియేషన్ కమిటీ వారి ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద లాకావత్ లక్ష్మీ బాలాజీ నిర్వహించిన మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు జాటోత్ హరీష్ నాయక్ హాజరై భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు. ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భువనగిరి శ్రీకాంత్,నరసింగం, వెంకటేశ్వర్లు,బానోత్ వెంకన్న, నరేష్,రూపలాల్,పవన్, గొట్టం సుభాష్ ,గొట్టం లక్ష్మీనారాయణ,శంకర్,మధ్య జీవల్ల,భోజ్యా,వీరు, బి శంకర్, బి గణేష్, పవన్, రాంజీ, రాజేష్, శివ, హరీష్,మురళి లాలు, తరుణ్,సందీప్ తదితరులు పాల్గొన్నారు

# డీ ఎల్ ఆర్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

## లాభాల వాటాలో 5000 ఇచ్చిన ఇప్పించిన ఘనత ఐ ఎన్ టీ యూ సీ దే

## ఐఎన్టీయూసీ కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/30 ఆగస్టు/ అక్షరం న్యూస్:**



డిఎల్ఆర్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడు కృషి చేస్తానని కే జి ఎం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ అన్నారు. శనివారం జీకే ఓసి లో డిఎల్ఆర్ ఉద్యోగులను రజాక్ కలిశారు. వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని, సింగరేణి లాభాల వాటాలలో కాంట్రాక్టు ఉద్యోగులకు 5000 రూపాయల ఇప్పించిన ఘనత ఐఎన్టీయూసీ దే అని గుర్తు చేశారు. ఇంకా మెరుగైన వాటా ఇప్పించేందుకు కృషి చేస్తానని, ఐ ఎన్ టి యు సి యూనియన్ కార్మికుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపు కుమారస్వామి, భీముడు,పోశం శ్రీనివాస్, కాసర్ల సమ్మయ్య ఓన్లీ వసంత్ రవీందర్ లక్ష్మణ్ రాజు దుర్గా సింగ్, పిట్ట శీను, ఎం శీను, కుమారి,పెద్దక్క,లక్ష్మీ,అమ్ములా పాల్గొన్నారు

# అన్నప్రసాద వితరణ కార్యక్రమం

### పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ కార్పొరేటర్ హమీద్ పటేల్



**శేరిలింగంపల్లి ఆగస్టు 30 అక్షరం ప్రతినిధి**

కొండాపూర్ డివిజన్ పరిధిలో గల శ్రీరామ్ నగర్ ఏ బ్లాక్ లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బలరాం యాదవ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వినాయక చతుర్థి నవరాత్రుల పండుగ సందర్భంగా కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్ కాలనీ ఏ బ్లాక్, గోపాల్ రెడ్డి నగర్, ఓయూ కాలనీ, రాజా రాజేశ్వరి నగర్ లోని పార్క్ అవెన్యూ కాలనీలలో పలు గణేష్ మండపాలకు పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ, కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ హాజరై, సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్ చాంద్ పాషా ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ గణనాథుడు ప్రజలందరినీ చల్లగా చూడాలని, ప్రతి ఒక్కరు అనుకున్న పనిలో విజయం సాధించాలని, అందరికీ ఆ విఘ్నేశ్వరుని ఆశీర్వాదాలు కలగాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికి కూడా వినాయక చతుర్థి నవరాత్రుల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ యాదవ్, టీ. వెంకటేష్, మొహ్మద్, నాగరాజు, అశోక్, శ్రీనివాస్, అవదీష్ నారాయణ, హనుమంత్ రెడ్డి, నరసింహ రెడ్డి, యాదిరెడ్డి, గడ్డం ప్రశాంత్, ప్రవీణ్, రిటైర్డ్ జడ్జి గోవింద్ రెడ్డి, రజనీకాంత్, శివారెడ్డి, శ్రీకాంత్, జీ. వెంకటేష్, భక్తులు, ప్రజలు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రుల సందర్భంగా అన్నదాన కార్యక్రమం



**ఓదెల/పెద్దపల్లి ఆగస్ట్ 30(అక్షరం న్యూస్ )**

ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ పిట్టల సరిత రవికుమార్ కూతురు పల్లె సౌజన్య మహేందర్ మరియు మనవరాల శివాని రుద్రాంచి గణేష్ నవరాత్రుల సందర్భంగా పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొంది అనంతరం వారి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పిట్టల సరిత రవికుమార్ మాట్లాడుతూ నిత్యం గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తారని ఆ భగవంతుడి దయవల్ల వర్షాలు సమృద్ధిగా పడి ప్రజలత సుఖ సంతోషాలతో ఉండాలని ప్రతి సంవత్సరం కార్యక్రమం చేయడం జరుగుతుందని అన్నారు

కార్యక్రమం పిట్టల సరిత రవికుమార్ యాదగిరి స్వామి పుప్పాల.శంకర్ పెద్దిరెడ్డి రఘుపతి రెడ్డి అనవేన సంతోష్ తోపాటు మొండి నరేష్ లింగయ్య కనకయ్య సాగర్ రాములు తోపాటు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లో సంఖ్య పెంచడమే లక్ష్యం...

### -బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి




**కరీంనగర్, తిమ్మాపూర్ ఆగష్టు 30 (అక్షరం న్యూస్)**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థుల సంఖ్య పెంచడమే ఆలోచగా ఉచిత సైకిల్ పంపిణి కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ లక్యం గా పెట్టుకున్నారని తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి తెలిపారు. మోదీ కానుక పేరుతో ఇటీవల మండలం లోని పలు పాఠశాలల్లో ఎస్సెస్సి చదువుతున్న బాల,బాలికలకు అందించిన సైకిల్ ను శనివారం నుస్తులాపూర్ పాఠశాల లో చదువుతున్న వారి తల్లిదండ్రులకు అందించారు. సక్రమంగా పాఠశాలకు వచ్చే విదంగా తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. మంచిగా చదువుకొని అత్యధిక మార్కులు సాధించి తల్లిద్రండ్రులకు, గురువులకు, ఊరికి జిల్లా కు పేరు తీసుకురావడమే కేంద్ర మంత్రి బండి సంజయ్ కు పిల్లలిచ్చే రిటర్న్ గిఫ్ట్ అని పేర్కొన్నారు. పాఠశాల హెచ్ ఎం ఉప్పుల రవీందర్, స్థానిక బీజేపీ నాయకులు దుర్సెట్టి రమేష్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,వేల్పుల ఓదయ్య,బొడ్డు అశోక్, సిద్ద శ్రీనివాస్, నవీన్ చారి, శృజన్, ఆవుల రాజు, పాఠశాల బోధనా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఆగస్టు 30:**

గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి తుది ఓటర్లు, పోలింగ్ కేంద్రాల తుది జాబితాను సెప్టెంబర్ 2న విడుదల చేస్తారని మండల స్పెషల్ ఆఫీసర్ కోదండరాములు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో ఆయన శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితాతో పాటు పోలింగ్ కేంద్రాల జాబితాలను అప్డేట్ చేస్తున్నామన్నారు. మండలంలో 36 గ్రామ పంచాయతీలు. 320 వారులు, 14 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయని, ఓటర్ల జాబితాలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే 31న పరిష్కరించి, సెప్టెంబర్ 2న తుది ఓటరు జాబితాలను మండల పరిషత్ కార్యాలయంతో పాటు గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ప్రదర్శిస్తామని తెలిపారు. సమావేశంలో ఎం పీడివో గార్లపాటి శ్రీనివాసులు, ఎంపివో వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, బీఆర్ఎస్ నాయకుడు కొర్ర రాజేందర్ నాయక్. సిపిఎం నాయకుడు పొదల నాగరాజు, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# పతే షాపూర్ లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఆగస్టు 30:**

మండలంలోని పతేషాపూర్ ఎస్సీ కాలనీలో ప్రజలకు బురుద కష్టాలు తొలగిం చడానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో మంజూరయిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో గొట్టం భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎండి.హయత్ ఆలీ. గాజులపాటి వీరోజీ, కరుణాకర్ రెడ్డి, మహేందర్. సత్యనారయణ. తిరుపతి, కాసం శ్యాంసుందర్, నాగరాజు, శివరాత్రి వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి గుజ్జుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్‌గా ముక్కెర సతీష్

**కరీంనగర్, మానొండూర్ ఆగష్టు 30 (అక్షరం న్యూస్)**



మానకొండూర్ మండలం గంగిపల్లికి చెందిన ముక్కెర సతీష్ కుమార్ ను యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ గా నియామిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు జక్కడి శివ చరణ్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డికి, ఎమ్మెల్యే కవ్వంపెల్లికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మజీద్ ఖాన్ కి రాష్ట్ర సెక్రటరీ ఉమ్మేత్తుల శ్యాంసుందర్ కి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారికి, జిల్లా ప్రదాన సెక్రెటరీ తాళ్లపల్లి సంపత్ గౌడ్ కు, యువజన నాయకులు గుర్రం శ్రీనివాస్, తాళ్లపెల్లి శ్రీకాంత్,అరవింద్, సిద్ధార్థలకు ముక్కెర సతీష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.


# స్లిమ్‌గా.. స్టైలిష్‌గా..

ఒకప్పుడు కేవలం కాల్స్ చేయడానికి, మెసేజ్‌లు పంపడం కోసమే ఫోన్ వాడేవాళ్లం. ఇప్పుడు.. అదే ఫోన్ కంటెంట్ సృష్టిస్తున్నది. మన పనులన్నీ చకచకా చేసేస్తున్నది. మన రోజువారీ జీవితాన్ని ప్రపంచంతో ముడివేస్తున్నది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్సీ రాకతో ఈ బంధం మరింత బలపడింది. ఈ క్రమంలో సామ్‌సంగ్ తీసుకొస్తున్న గెలాక్సీ ఎస్25 ఎడ్జ్ 'ఫోన్ అంటే ఇది' అనిపించేలా చేస్తున్నది. సరికొత్త ఏఐ ఇముడ్చుకున్న ఈ స్మార్ట్‌ఫోన్.. వ్యక్తిగత సహాయకుడిగా మారిపోతున్నది. ఇక డిజైనింగ్ విషయానికి వస్తే స్లిమ్‌లుక్‌తో ట్కస్టైలిష్‌గా కనువిందు చేస్తున్నది. ఈ ఫోన్ మందం కేవలం 5.85 మిల్లీమీటర్లు మాత్రమే. ఇందులో చెప్పుకోదగిన మరో అప్‌డేట్.. 200 మెగాపిక్సెల్ కెమెరా! గెలాక్సీ ఏఐ సాయంతో ఈ కెమెరా ప్రతి దృశ్యాన్ని అద్భుతంగా మార్చేయగలదు. మీరు తీసిన ఫొటోలను చక్కని స్టోరీలా మార్చేస్తుంది కూడా!



ఏదైనా పెళ్లికి వెళ్లినప్పుడు ఓ పది ఫొటోలు తీశారే అనుకోండి.. వాటన్నిటినీ కలిపి చక్కని స్టోరీ రీల్ చేసేస్తుంది. ఈ కెమెరాతో 8%ఖ% వీడియోలు తీయొచ్చు. ఇక ఇతర స్పెసిఫికేషన్స్ విషయానికొస్తే.. స్లిమ్ ఫోన్ బరువు 163 గ్రాములు. ఫ్లాట్-ఫ్రేమ్ డిజైన్‌తో ముస్తాబయ్యింది. స్క్రీన్ పొడవు 6.7 అంగుళాలు. అమెలెడ్ డిస్‌ప్లే, గొరిల్లా గ్లాస్ సెరామిక్ 2 ప్రొటెక్షన్‌తో దృఢంగా తయారైంది. స్నాప్‌డ్రాగన్ 8 ఎలీట్ ప్రాసెసర్, 12 జీబీ రామ్, 512 జీబీ స్టోరేజీతో ఇతర స్పెసిఫికేషన్లు! 3,900 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంది. ఫొటోగ్రఫీ లవర్స్, టెకీలకు ఇది చక్కని ఎంపిక. దీని అంచనా ధర: రూ.79,999.

# ఎండలో పావుగంటైనా..



నమస్తే మేడం. వేసవిలో ఎండలు ఎక్కువగా ఉంటాయి కదా! ఇతర దేశాల్లాగే మనమూ ఈ సమయంలో శరీరానికి విటమిన్-డిని ఎక్కువగా అందించవచ్చా. అలా అయితే ఏ సమయంలో ఎండలో గడపాలి. దాన్ని శోషించుకునేందుకు ఎలాంటి ఆహారం తీసుకోవాలో తెలుపగలరు. మనది సమశీతోష్ణ మండలం. చక్కగా సూర్యుడు ప్రతిరోజూ ఉదయించి ఎన్నో గంటలు ఉంటాడు. నిజానికి ఇలాంటి వాతావరణంలో విటమిన్-డి లోపం రాకూడదు. కానీ మనం కేవలం నీడ పట్టునే ఉండటం వల్ల ఈ సమస్య వస్తుంది. సహజంగా సూర్యకాంతి నేరుగా చర్మానికి తాకినప్పుడు శరీరంలో విటమిన్-డి ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. ఒక రోజులో కనీసం పావుగంట ఇలా శరీరం మీద ఎండ పడేలా చూసుకోవాలి. భారతదేశంలో ఉన్నవాళ్లకు ఏడాదంతా విటమిన్-డి వస్తుంది. మంచు దేశాల్లోలాగా మనకు ఎండకాలంలో మాత్రమే ప్రత్యేకంగా ఇది అందుతుంది అన్నది ఏం ఉండదు. కాకపోతే వేసవిలో పగటి సమయం ఎక్కువగా ఉండటం వల్ల సాధారణం కన్నా ఎక్కువగా ఎండకు ఎక్స్‌పోజ్ అవుతాం. కాబట్టి ఈ సమయంలో విటమిన్ స్థాయులు పెరుగుతాయి. ఇక, వేసవిలో విటమిన్-డి కావాలనుకున్నప్పుడు ఉదయం ఆరున్నర ఏడు నుంచి తొమ్మిది గంటల మధ్య, సాయంకాలం అయిదు తర్వాత ఎండలో ఉండటం మంచిది. వేడి ఎక్కువ ఉన్న సమయంలో బయటికి వెళ్లకపోవడమే ఉత్తమం. లేకపోతే శరీరం డీ హైడ్రేషన్ బారినపడే ప్రమాదం ఉంటుంది. ఇక విటమిన్-డి శోషణలో చర్మపు రంగు అన్నది కూడా ముఖ్యమే. అంటే లేత రంగు చర్మ ఛాయ ఉన్నవాళ్లతో పోలిస్తే ముదురు రంగు చర్మం ఉన్నవాళ్లలో డి విటమిన్ శోషణకు ఎక్కువ సమయం పడుతుంది. అందుకే తెల్లవాళ్లతో పోలిస్తే మనలాంటి ఆసియా దేశాల వారు మరికాస్త ఎక్కువ సేపు ఎండలో గడపాలి. అలాగే విటమిన్-డి మన శరీరంలో సమృద్ధిగా తయారవ్వాలంటే పండ్లూ, ఆకుకూరలూ, మాంసకృత్తులూ కలగలిపిన సమతులాహారం తీసుకోవడం తప్పనిసరి.

# ఇంట్లోనే సముద్ర స్నానం

ఏడాదికి ఒక్కసారైనా సముద్ర స్నానం చేయాలని పెద్దలు అంటుంటారు. శాస్త్రపరంగా ఎలా ఉన్నా.. సైన్స్ పరంగా మాత్రం సాగర స్నానంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అయితే, సముద్ర స్నానం వీలుకానివాళ్లు.. ఇంట్లో నీటిలోనే కొద్దిగా ఉప్పును కలుపుకోవాలని సలహా ఇస్తున్నారు. 'ఉప్పు నీటి' స్నానం.. ఆరోగ్యానికి అనేక విధాలుగా మంచిదని అంటున్నారు. జోర్డాన్ సరిహద్దులో ఉండే డెడ్‌సీ (మృత సముద్రం) సందర్శనకు ఏటా లక్షలమంది పర్యాటకులు తరలివస్తుంటారు. లవణీయత (ఉప్పు శాతం) అత్యధికంగా ఉండే ఈ సముద్రపు నీటితో స్నానం చేస్తే.. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని అనేక పరిశోధనల్లోనూ తేలింది. మరి.. ఇలాంటి ప్రయోజనాలే ఇంట్లోనే పొందాలంటే.. నీటిలో కొద్దిగా ఉప్పు కలుపుకొంటే చాలు. మెగ్నీషియం, క్యాల్షియం, పొటాషియం వంటి అనేక ఖనిజాలతో నిండి ఉండే ఉప్పు.. శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. ఉప్పు నీటితో స్నానం చేయడం వల్ల చర్మంపై ఉండే మృతకణాలు పూర్తిగా తొలగిపోతాయి. వేసవిలో చెమట అధికంగా పడుతుంది. దీనివల్ల రింగ్‌వార్మ్, దురద లాంటి చర్మ వ్యాధులు ఇబ్బంది పెడతాయి. ఉప్పు నీటితో స్నానం.. చర్మ వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తుంది. ఉప్పులో ఉండే యాంటి బ్యాక్టీరియల్ లక్షణాలు.. ఇన్ఫెక్షన్ల నుంచి చర్మాన్ని కాపాడతాయి. చర్మాన్ని మరింత ప్రకాశవం తంగా మారుస్తాయి. కీళ్ల నొప్పులు, వెన్నునొప్పుల నుంచి ఉప్పునీటి స్నానం ఉపశమనం కలిగిస్తుంది. గోరువెచ్చని నీటిలో కొద్దిగా ఉప్పు కలిపి స్నానం చేస్తే.. వాపులు కూడా తగ్గుతాయి. ప్రతిరోజూ స్నానం చేసే నీటిలో చిటికెడు ఉప్పును కలిపేస్తే.. అలసట, ఒత్తిడి దూరం అవుతుంది.



శరీరానికి కొత్త ఉత్సాహం వస్తుంది. శరీరంలో మంట, దురద, వాపు వంటి సమస్యలను తగ్గించడంలోనూ ఉప్పునీటి స్నానం సాయపడుతుంది.

# పెసర ఉప్మా బైట్స్

ద

కావలసిన పదార్థాలు

ఉప్మారవ్వ: కప్పు

పెసర్లు: రెండు కప్పు

బియ్యం: అరకప్పు

జీలకర్ర: పావు స్పూను

అల్లం : చిన్న ముక్క


పచ్చిమిరపకాయలు: రెండు

పోపు గింజలు: స్పూను

నూనె: టేబుల్ స్పూను

ఉప్పు: తగినంత

తయారీ విధానం: పెసర ఉప్మా బైట్స్ కోసం పెసలు, బియ్యం కలిపి రెండు గంటల పాటు నానబెట్టుకోవాలి. తర్వాత పచ్చిమిరప, అల్లం, జీలకర్ర, కొద్దిగా ఉప్పు వేసి గ్రైండ్ చేసి పక్కకు పెట్టుకోవాలి. పొయ్యి మీద చిన్న గిన్నె పెట్టి అందులో నూనె వేసి కాగాక పోపు గింజలు వేయాలి. అందులో రెండున్నర కప్పుల నీళ్లు పోసి, ఉప్మాకు తగినంత ఉప్పు వేసి ఉప్మారవ్వ పోసి ఉండలు కట్టకుండా కలపాలి. ఉడికిన తర్వాత దించేయాలి. ఇది కాస్త జారుడుగా ఉంటే మేలు. ఇప్పుడు పొయ్యి మీద పెనం పెట్టి పెసరపిండి అట్టు పోసి, ఉప్మా దాని మీద పల్చగా రాయాలి. తీసిన తర్వాత రోల్‌లాగా గుండ్రంగా చుట్టి, రెండు అంగుళాల ముక్కలుగా కోసి మరోసారి పెనం మీద రెండు వైపులా వేయించాలి. చట్నీతో సర్వ్ చేస్తే టిఫిన్ పెసరట్టు కాస్తా స్నాక్ పెసర ఉప్మా అయిపోతుంది!



# ద్రాక్ష కారం

**ద్రాక్ష కారం ఎండుద్రాక్షలు, ఎండు మిరపకాయలను ఒక గిన్నెలో వేసి, వేడి నీళ్లు పోసి ఒక పావు గంట నానబెట్టుకోవాలి. వీలైతే ఇక్కడ ఎండు మిరప స్థానంలో, పండు మిరపకాయలు కూడా వాడవచ్చు. అవి అయితే నానబెట్టనక్కర్లేదు.**

ద్రాక్ష కారం

కావలసిన పదార్థాలు:

ఎండుద్రాక్ష: ఒక కప్పు

నిమ్మకాయలు: రెండు

బెల్లం: చిన్న ముక్క (ఇష్టముంటే)

ఎండు మిరపకాయలు: నాలుగైదు (పండు మిరపకాయలైనా సరే)

ఉప్పు: తగినంత

తయారీ విధానం:ఎండుద్రాక్షలు, ఎండు మిరపకాయలను ఒక గిన్నెలో వేసి, వేడి నీళ్లు పోసి ఒక పావు గంట నానబెట్టుకోవాలి. వీలైతే ఇక్కడ ఎండు మిరప స్థానంలో, పండు మిరపకాయలు కూడా వాడవచ్చు. అవి అయితే నానబెట్టనక్కర్లేదు. ద్రాక్ష మెత్తబడ్డాక%ొ% నీళ్లలోంచి తీసి, మిరపకాయలతో కలిపి మెత్తగా గ్రైండ్ చేయాలి. అందులో కొద్దిగా ఉప్పు, రెండు నిమ్మకాయల రసం పిండి కలపి మరోసారి తిప్పాలి. ఇష్టమున్న వాళ్లు వీటితో పాటుగానే చిన్న బెల్లం ముక్కను కూడా వేసి మిక్సీ పట్టుకోవచ్చు. తియ్య తియ్యగా, పుల్ల పుల్లగా, కారం కారంగా ఉండే ఈ చట్నీ చపాతీలు, పరాఠాలు, దోశల్లాంటి వాటికి సూపర్ కాంబినేషన్‌లా ఉంటుంది. బ్రెడ్ మీద రాసుకుని తిన్నా బాగుంటుంది.



# మష్రూమ్ టోస్ట్

కావలసిన పదార్థాలు

మష్రూమ్స్ (పుట్టగొడుగులు): ఒక కప్పు, బ్రెడ్‌ట్కస్లైసెస్: నాలుగు, ఉల్లిగడ్డ: ఒకటి, క్యాప్సికమ్: ఒకటి, వెన్న: అర కప్పు, క్రీమ్ చీజ్: అర కప్పు, మిరియాల పొడి: అర టీస్పూన్, ఉప్పు: తగినంత, వెల్లుల్లి రెబ్బలు: నాలుగు.

తయారీ విధానం..మష్రూమ్స్‌ను ముక్కలుగా చేసుకోవాలి. స్టవ్‌మీద పాన్‌పెట్టి ఒక టేబుల్ స్పూన్ వెన్న వేసి వేడయ్యాక సన్నగా తరిగిన వెల్లుల్లి, మష్రూమ్ ముక్కలు, క్యాప్సికమ్, ఉల్లిగడ్డ ముక్కలు వేసి బాగా వేయించాలి. అన్నీ బాగా వేగాక మిరియాల పొడి, ఉప్పు వేసి మరో రెండు నిమిషాలు వేయించి దించేయాలి. బ్రెడ్ ట్కస్లైస్‌పై క్రీమ్ చీజ్ రాసి, మష్రూమ్ మిశ్రమం పరిచి, పైనుంచి మరో ట్కస్లైస్ ఉంచాలి. స్టవ్‌మీద పాన్‌పెట్టి, అప్పటికే తయారు చేసి పెట్టుకున్న బ్రెడ్ ట్కస్లైసెస్‌ను రెండు వైపులా వెన్న వేసి కాల్చుకుంటే మష్రూమ్ టోస్ట్ రెడీ.



# పాలేరు నియోజకవర్గంలో ప్యాక్స్ కేంద్రాల ద్వారా నేరుగా రైతులకు యూరియా పంపిణీ



- అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి
-పాలేరు నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద ప్యాక్స్ సెంటర్లు, సబ్ సెంటర్ల ద్వారా మాత్రమే యూరియా పంపిణీకి ఏర్పాట్లు
-పాలేరు నియోజకవర్గంలో ప్యాక్స్ ద్వారా యూరియా పంపిణీ పైలెట్ ప్రాజెక్టుపై సమీక్షించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం/ఆగష్టు 30 /అక్షరం న్యూస్ :**
ప్యాక్స్ కేంద్రాలు, ఉప కేంద్రాల ద్వారా నేరుగా రైతులకు యూరియా పంపిణీకి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్, పాలేరు నియోజకవర్గంలో ప్యాక్స్ ద్వారా యూరియా పంపిణీ పైలెట్ ప్రాజెక్టుపై సంబంధిత అధికారులతో శనివారం సాయంత్రం సమీక్షించారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ శాఖ మంత్రివర్యుల ఆదేశాల మేరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద పాలేరు నియోజకవర్గం పరిధిలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా మాత్రమే ఈ సీజన్ లో రైతులకు యూరియా పంపిణీ చేయాలని, ప్రైవేట్ డీలర్లకు కేటాయింపులు ఉండవని అదనపు కలెక్టర్ తెలిపారు. రాబోయే మంగళవారం నుంచి ప్యాక్స్ కేంద్రాలు, ప్యాక్స్ ఉప కేంద్రాల ద్వారా యూరియా పంపిణీ ప్రారంభించాలని అదనపు కలెక్టర్ అన్నారు.
పాలేరు నియోజకవర్గం పరిధిలో ప్రతి 2500 ఎకరాల భూ విస్తీర్ణానికి ప్యాక్స్ ద్వారా రైతులకు యూరియా అందించడం జరుగుతుందని, పాలేరు నియోజకవర్గం పరిధిలో ఇప్పటికే వున్న ప్యాక్స్ కేంద్రాలకు అదనంగా 34 ఉప కేంద్రాలను ఏర్పాటు- చేయడం జరిగిందని, వీటికి వ్యవసాయ విస్తరణ అధికారులను ఇంచార్జి లుగా నియమించామని అన్నారు.
ఉప కేంద్రాల నిర్వహణకు అవసరమైన ఈ పాస్ యంత్రాలు, లైసెన్సులు త్వరగా అందేలా జిల్లా వ్యవసాయ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి సబ్ సెంటర్ కు అవసరం మేరకు యూరియా స్టాక్ ప్రత్యేక వాహనాల్లో చేరేలా మార్క్ ఫెడ్ మేనేజర్ చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ప్యాక్స్ పరిధిలో కేటాయించిన రూట్ అధికారి స్టాక్ సంబంధిత సెంటర్ కు చేరేలా పర్యవేక్షించాలని అన్నారు. యూరియా విక్రయాల సమయంలో స్టాక్ రిజిస్టర్, సేల్ రిజిస్టర్ నిర్వహణ, ఈ పాస్ యంత్రాల వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రైతుల ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం పరిశీలించి యూరియా ఇవ్వాలని అదనపు కలెక్టర్ తెలిపారు. యూరియా బ్యాగ్ అమ్మిన తర్వాత వచ్చిన డబ్బును సంబంధిత ప్యాక్స్ సీఈఓ కు అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పంచాయతీరాజ్ , రెవెన్యూ, వ్యవసాయ, ఇతర శాఖల నుంచి ఉప కేంద్రాల నిర్వహణ కు అవసరమైన సిబ్బందిని డిప్యూటేషన్ పై తీసుకున్నట్లు- అదనపు కలెక్టర్ తెలిపారు. యూరియా పంపిణీ చేసే ప్యాక్స్ సెంటర్ ల వద్ద, యూరియా తరలింపు ప్రక్రియలో అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు- చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు.రైతులకు యూరియా పంపిణీ చేసేందుకు వీలుగా ఉప కేంద్రాలకు తాత్కాలిక ప్రాతిపదికన లైసెన్స్ లను జారీ చేశామని అన్నారు. సబ్ సెంటర్ కు వచ్చే యూరియా స్టాక్ వచ్చిన రోజే రైతులకు పంపిణీ చేయాల్సి ఉంటు-ందని అన్నారు. యూరియా స్టాక్ వచ్చిన రోజు సిబ్బంది మొత్తం అందుబాటు-లో ఉంటూ రైతులకు ఎటు-వంటి ఇబ్బందులు లేకుండా అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.యూరియా పంపిణీ అంశం ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, పాలేరు నియోజకవర్గం పరిధిలో యూరియా పంపిణీ అంశం ప్రత్యక్షంగా రెవెన్యూ శాఖ మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్లు పర్యవేక్షిస్తారని, ఎటు-వంటి అక్రమాలు, అవకతవకలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ హెచ్చరించారు.యూరియా పంపిణీ ఉపకేంద్రాల ఏర్పాటు-పై రైతులకు సమాచారం అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. భారీ క్యూ లైన్ ల అవసరం లేకుండా ఏ సమయంలో వచ్చి ఎరువులు తీసుకోవాలో రైతులకు నిర్దిష్ట సమాచారం తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, పాలేరు నియోజక వర్గ ప్రత్యేక అధికారి రమేష్, అసిస్టెంట్ కో ఆపరేటివ్ రిజిస్ట్రార్ అన్వర్, కూసుమంచి ఏడిఏ ఎం. సతీష్, ఏ ఓ -టె-క్నికల్ ఎస్. పవన్ కుమార్, ఎంపిఈఓలు, ఎంపిడిఓలు, ఎంఏఓలు, డిటిలు, ఆర్ఐలు, ఎంపిఓలు., ఇరిగేషన్ ఏఈ లు, ఏఈఓ., విఏఓ., పంచాయతీ సెక్రటరీలు, సొసైటీ- సీఈఓలు, సొసైటీ- సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త స్థానంలో నూతన ఉత్సాహంతో పని చేసి వంద శాతం లక్ష్యాలను సాధించాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ
-విజయవంతంగా జరిగిన 148 సెర్ప్ ఉద్యోగుల బదిలీ
-సెర్ప్ ఉద్యోగుల బదిలీ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్





**ఖమ్మం/ఆగష్టు 30 /అక్షరం న్యూస్ :**
కొత్త స్థానంలో నూతన ఉత్సాహంతో పని చేసి వంద శాతం లక్ష్యాలను సాధించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, స్థానిక టి.టి.డి.సి. భవనంలో శనివారం జరిగిన సెర్ప్ ఉద్యోగుల బదిలీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ సెర్ప్ ముఖ్య కార్యనిర్వహణాధికారి మార్గదర్శకాలు, జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఖమ్మం జిల్లాలో సెర్ప్ ఉద్యోగుల బదిలీలు విజయవంతంగా పూర్తి చేసామని అన్నారు. జిల్లాలో 94 మంది యల్ 2, పది మంది యల్ 1, 44 మంది యం.యస్.సి.సి మొత్తం 148 మంది సెర్ప్ ఉద్యోగులను వారు కోరుకున్న స్థానంలో సీనియారిటీ- బట్టి కౌన్సిలింగ్ ద్వారా బదిలీ చేయడం జరిగిందని అన్నారు.సెర్ప్ ఉద్యోగులు నూతన స్థానంలో ఉత్సాహంతో పనిచేసి వారికి కేటాయించిన లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్. సన్యాసయ్య, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారిణి ఆర్. జయశ్రీ, డిపిఎం, ఏపీఎంలు, సెర్ప్ ఉద్యోగులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయమూర్తి అఖిల గౌడ్ పరిచయ కార్యక్రమం





**ఖమ్మం/ఆగష్టు 30 /అక్షరం న్యూస్ :**
ఖమ్మం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన న్యాయమూర్తి పరిచయ కార్యక్రమం నిర్వహించారు.ఈ పరిచయ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. రాజగోపాల్ హాజరై మాట్లాడుతూ బీఫార్మసీ , బీ-టె-క్ చేసిన వారు సైతం న్యాయవాద వృత్తి పట్ల ఆకర్షితులవుతున్నారాని, ఇది మంచి పరిమాణమని న్యాయవృత్తి పట్ల నిబద్ధతకు నిదర్శమని అందులో భాగంగానే బీఫార్మసీ పూర్తిచేసి న్యాయాధికారిగా నియామకమైన అఖిల గౌడ్ నీ ప్రత్యేకంగా అభినందించారు. కక్షిదారులు ఎంతో నమ్మకంతో కోర్టును ఆశ్రయిస్తారని అట్టివారికి న్యాయవ్యవస్థ పట్ల నమ్మకం కల్పించే విధంగా కేసులను కాలయాపన చేయకుండా సత్వర పరిష్కారం లభించే విధంగా కృషి చేయాలని సూచించారు. అనంతరం న్యాయమూర్తి అఖిల గౌడ్ మాట్లాడుతూ బార్ బెంచ్ మధ్య మంచి సంబంధాలు కొనసాగిస్తూ కక్షిదారులకు సత్వర న్యాయం అందజేయడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. పరిచయ కార్యక్రమంలో న్యాయమూర్తులు అర్చన కుమారి, టి రాంప్రసాద్ రావు, మురళీమోహన్ ,కల్పన, దీప, మాధవి , నాగలక్ష్మి
పాటు- బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వరరావు, కార్యదర్శి గద్దల దిలీప్‌తో పాటు- కార్యవర్గం మరియు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## 356 మంది ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగులకు క్యాడర్ స్కీం పదోన్నతి

**భద్రాద్రి కొత్తగూడెం /ఆగష్టు 30 /అక్షరం న్యూస్ :**
సెప్టెంబర్ 1న సింగరేణి సంస్థలో ఎన్ సీడబ్ల్యూఏ ఉద్యోగులకు క్యాడర్ స్కీం పదోన్నతి పత్రాలు అందజేయనున్నట్లు జీఎం (పర్సనల్) ఐఆర్అండ్‌పీఎం కవితా నాయుడు తెలిపారు. ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగులుక మూడు పద్ధతులైన ఖాళీలు భర్తీచేసినప్పుడు, సర్వీస్ లింక్డ్ పదోన్నతులు, క్యాడర్ స్కీమ్ పథకాల కింద ఉద్యోగొన్నతి కల్పిస్తారు. ఈ విధానాల ప్రకారం ఉద్యోగులకు వారి అర్హత ప్రకారం ఈ ఏడాది సెప్టెంబర్ 1వ తేదీ నాడే అందవలసిన క్యాడర్ స్కీం పదోన్నతి పత్రాలను ఎలాంటి జాప్యం లేకుండా గడువుతేదీ నాడే అందజేయాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, డైరక్టర్ (పా) గౌతమ్ పొట్రు- ఆదేశాలు జారీ చేశారు. వారి ఆదేశాల మేరకు ఎటు-వంటి జాప్యం లేకుండా నిర్ణీత గడువు తేదీ సెప్టెంబర్ 1న సోమవారం సంస్థ వ్యాప్తంగా అర్హతగల 356 మంది ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగులకు పదోన్నతి పత్రాలు అందజేయబడుతుందని జీఎం వెల్లడించారు. కార్పొరేట్‌లో 31, కొత్తగూడెం ఏరియాలో 35, ఇల్లందు ఏరియాలో 13, మణుగూరు ఏరియాలో 26, ఆర్‌జీ-1 ఏరియాలో 26 , ఆర్‌జీ-2 ఏరియాలో 41, ఆర్‌జీ-3 ఏరియాలో 16, భూపాల పల్లి ఏరియాలో 42, శ్రీరాంపూర్ ఏరియాలో 68 , మందమర్రి ఏరియాలో 40 , బెల్లంపల్లి ఏరియాలో11, ఎస్‌టీపీపీలో 7 మొత్తం 356 మందికి పదోన్నతి పత్రాలు అందజేయనున్నట్లు వివరించారు.

# వైద్యం పట్ల నిర్లక్ష్యం తగదు

- పేదలు ఇబ్బందులు పడుతున్నారు
- బకాయిలు చెల్లించండి
- సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్



**ఖమ్మం/ఆగష్టు 30 /అక్షరం న్యూస్ :**
వైద్యం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం తగదని తక్షణం ఆరోగ్యశ్రీ బకాయిలను చెల్లించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ డిమాండ్ చేశారు. ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేటు- ఆసుపత్రులు వైద్యం చేసేందుకు ముందుకు రావడం లేదని ఆయన తెలిపారు. శనివారం సిపిఐ జిల్లా సమితి పక్షాన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆరోగ్యశ్రీ పరిధిలో ఉన్న ఆసుపత్రులకు బిల్లుల చెల్లింపులో ప్రభుత్వం నిర్లక్ష్యం వైఖరిని అవలంభిస్తుందని ఆయన తెలిపారు. ఇటీ-వల కాలంలో గుండె సంబంధిత జబ్బుల బారీనపడే వారి సంఖ్య పెరిగిందని పేదలు ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో డబ్బులు చెల్లించి వైద్యం చేయించుకునే పరిస్థితిలో లేరని సురేష్ తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సాయం పొందెందుకు పేదలు ప్రయత్నిస్తున్నారని ప్రభుత్వం నుంచి చెల్లింపులు లేకపోవడంతో ఆసుపత్రి యాజమాన్యాలు వైద్య సాయం చేసేందుకు ముందుకు రావడం లేదన్నారు. ఇదే సమయంలో సీజనల్ వ్యాధులు విజృంభించాయని ప్రజలు జ్వరాల బారీన పడుతున్నారని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆశించిన స్థాయిలో వైద్యం అందడం లేదన్నారు. మందులు కూడా అంతంత మాత్రంగానే ఉన్నాయని ప్రస్తుత సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని తక్షణం ఆరోగ్యశ్రీ బకాయిలను విడుదల చేయడంతో పాటు- ప్రభుత్వ పరంగా అందించే వైద్యాన్ని బలోపేతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

- పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్



**భద్రాద్రి కొత్తగూడెం /పాల్వంచ/ఆగష్టు 30 /అక్షరం న్యూస్ :**
మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్ అన్నారు. శనివారం గుడిపాడు గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని గ్రామస్తులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు మనం నాటిన మొక్కలే రేపటి భావి తరాలకు స్వచ్ఛమైన ఆక్సిజన్‌తో పాటు- ఫలాలను, ఆరోగ్యాని అందిస్తాయని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్యం నిషేధించడానికి పర్యావరణ సమతుల్యత కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, వాటిని పరిరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ రాష్ట్ర నాయకులు సోయం సత్యనారాయణ, అరేం ప్రశాంత్, తాటి శేషు, కొండ్రు శ్రీరాములు, కోరేం రమేష్, సోయం హరికృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొర్స బాబురావు, శ్రీదేవి, సోడే మధు, వంశీ, సందీప్, సంపత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి లాభాల్లో కాంట్రాక్ట్ కార్మికులకు 20 వేలు బోనస్ ఇవ్వాలి



**భద్రాద్రి కొత్తగూడెం /ఆగష్టు 30 /అక్షరం న్యూస్ :**
సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న 36 వేల మంది కాంట్రాక్టు కార్మికుల జీవితాలతో చెలగాట మాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం వెంటనే కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెంచాలని వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ- ఆధ్వర్యంలో సెప్టెంబర్ 12 న చలో ప్రజా భవన్ కు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కాంట్రాక్టు కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. శనివారం జరిగన సమావేశంలో జేఏసీ నాయకులు యాకూబ్ షా వలి , మల్లెల రామనాథం,భూక్య రమేష్, కందగట్ల సురేందర్, రవి మాట్లాడారు. పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఉండమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ సక్రాం, బంగి, రాణి, పద్మ, విజయ్ , గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.
ఋ

# సింగరేణి విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని జీఎంకు వినతి

**భద్రాద్రి కొత్తగూడెం /ఆగష్టు 30 /అక్షరం న్యూస్ :**
సింగరేణి విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని జీఎం (ఎడ్యుకేషన్) వెంకటాచారికి తెలంగాణ ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ వినతి పత్రం అందజేశారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థలను బలోపేతం చేయాలని , సింగరేణి ఇంటర్మీడియట్, డిగ్రీ కాలేజీలను ప్రక్షాళన చేయాలని, సింగరేణి విద్యాసంస్థల్లో బర్త్ డే పార్టీలను నిషేధించాలని, నిరుపేద ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనార్టీ విద్యార్థుల వద్ద, ఫీజులు వసూలు చేయరాదని , గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ రద్దు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సమస్యలన్నిటిపై వెంటనే సానుకూలంగా జీఎం స్పందించి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.



# దేశ రాజధాని ఢిల్లీలో దారుణం

## ప్రసాదం కోసం సేవకుడిపై దాడి దుండగుల కర్రల దాడిలో మృతి



**న్యూఢిల్లీ,ఆగస్ట్30:**
దేశ రాజధాని ఢిల్లీలో ఘోరం జరిగింది. ప్రసాదం వివాదం కారణంగా ఒకరు హత్యకు గురయ్యారు. కొందరు వ్యక్తులు.. ఆలయ సేవకుడిని అత్యంత దారుణంగా కర్రలతో కొట్టి చంపేశారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీలో రికార్డ్ అయ్యారు. ప్రస్తుతం వైరల్‌గా మారాయి.
ప్రముఖ కల్కాజీ ఆలయానికి కొందరు వ్యక్తులు దర్శనానికి వచ్చారు. సందర్శన తర్వాత ఆలయ సేవకుడు యోగేంద్ర సింగ్(35)ను ప్రసాదం అడిగారు. అడగ్గానే ప్రసాదం అందజేశాడు. మరింత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అందుకు యోగేంద్ర సింగ్ నిరాకరించాడు. దీంతో గొడవకు దిగారు. విచక్షణ మరిచిన గ్యాంగ్ కర్రలు తీసుకుని ఆలయ సేవకుడిపై దాడికి పాల్పడ్డారు. ఒక్కడిని చేసి మూకుమ్మడి దాడికి పాల్పడ్డారు. అక్కడికక్కడే యోగేంద్ర సింగ్ ప్రాణాలు కోల్పోయాడు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీలో రికార్డ్ అయ్యాయి. బాధితుడు ఉత్తరప్రదేశ్‌లోని హర్దోయ్ జిల్లాలోని ఫట్టేపూర్ ప్రాంతానికి చెందిన యోగేంద్ర సింగ్ (35)గా పోలీసులు గుర్తించారు. గత 14 నుంచి 15 సంవత్సరాలుగా కల్కాజీ ఆలయంలో సేవాదార్‌గా పనిచేస్తున్నాడు. భక్తులకు ఆచారాలు, నైవేద్యాల విషయంలో సహాయం చేస్తుంటాడు. కానీ కొందరు దుండగులు అకారణంగా కొట్టి చంపేశారు. పోలీసులు కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలిస్తున్నారు. స్థానికులు బాధితుడిని ఆస్పత్రికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోయింది.. అప్పటికే మరణించినట్లుగా వైద్యులు తెలిపారు. భారతీయ న్యాయ సంహితలోని సంబంధిత సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుల కోసం గాలిస్తున్నారు. దక్షిణపురి నివాసి అయిన 30 ఏళ్ల అతుల్ పాండే అనే నిందితుడిని స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. మిగిలిన నిందితుల కోసం గాలిస్తున్నట్లు- పోలీసులు పేర్కొన్నారు.

# గుండెపోటుతో కార్డియాలజీ వైద్యుడు మృతి

### విధుల్లో ఉండగానే కుప్పకూలి మృత్యువాత



చెన్నై,ఆగస్ట్30: విధుల్లో ఉండగానే తమిళనాడుకు చెందిన కార్డియాక్ సర్జన్ డా.గ్రాడ్లిన్ రాయ్ (39) గుండెపోటు-తో ప్రాణాలు కోల్పోయిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చెన్నైలోని ప్రైవేటు- ఆసుపత్రిలో కార్డియాక్ సర్జన్‌గా పనిచేస్తున్న డా. గ్రాడ్లిన్ రాయ్ బుధవారం విధుల్లో భాగంగా ఆసుపత్రి వార్డుల్లో రౌండ్స్‌లో ఉండగా ఒక్కసారిగా గుండెపోటుతో కుప్పకూలిపోయాడు. అతడిని కాపాడడానికి సహోద్యోగులు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం లేకపోయిందని.. గ్రాడ్లిన్ రాయ్ ప్రాణాలు కోల్పోయారని ఆసుపత్రి అధికారులు పేర్కొన్నారు. కార్డియాలజీపై అవగాహన ఉండి.. అన్నిరకాల జాగ్రత్తలు తీసుకునే కార్డియాక్ సర్జన్ గుండె పోటుతో మరణించడం ఆందోళనకరమైన విషయమని సహచర డాక్టర్లు పేర్కొన్నారు. గ్రాడ్లిన్ రాయ్‌కు ఎలాంటి అనారోగ్య సమస్యలు కూడా లేవన్నారు. యువతలో హఠాత్తుగా సంభవిస్తున్న గుండెపోటు- మరణాలకు ఒత్తిడి, దీర్ఘకాలిక పని గంటలే కారణమని పలువురు నిపుణులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. వైద్యులు రోజుకు 12-18 గంటలు పనిచేయాల్సి వస్తుందని.. కొన్నిసార్లు ఒకే షిఫ్ట్‌లో 24 గంటలు కూడా విధుల్లో ఉండాల్సి వస్తుందన్నారు. అందువల్ల వారిపై ఒత్తిడి అధికంగా ఉంటు-ందన్నారు. మరికొందరిలో అనారోగ్యకరమైన జీవనశైలి, శారీరక వ్యాయామం లేకపోవడం వంటి అనేక కారణాలు కూడా ఉండొచ్చని తెలిపారు.

# ప్రజా సమస్యల కోసం నిరంతర పోరాటం

### విద్యార్థులతో కలిసి ఎన్నో ఉద్యమాలు
### సురవరం కు నివాళి అర్పించిన నేతలు



**హైదరాబాద్,ఆగస్ట్30(:**
కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సురవరం సుధాకర్‌రెడ్డి పనిచేశారని విశ్రాంత సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. వారి ఇబ్బందులపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ- సభ్యుడిగా నివేదికలు ఇచ్చారని గుర్తుచేశారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో విద్యార్థులతో కలిసి
ఉద్యమాలు చేపట్టారని తెలిపారు. తనకు కూడా వామపక్ష భావజాలం పట్ల అభిమానం ఉందని పేర్కొన్నారు. సురవరం ఆదర్శప్రాయమైన జీవితాన్ని గడిపారని కొనియాడారు. రవీంద్రభారతిలో దివంగత సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభ నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు- చేశారు. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం, సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, ప్రొఫెసర్ హరగోపాల్, గుమ్మడి నర్సయ్య పాల్గొన్నారు. దశాబ్దానికిపైగా సురవరం, తాను కలిసి కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లినట్లు- బీవీ రాఘవులు తెలిపారు. అనేక పోరాటాలు, ఉద్యమాల్లో కలిసి పని చేసినట్లు- వివరించారు. సురవరం గొప్ప ప్రజాస్వామిక వాది అని కొనియాడారు. ఆయన లేని లోటు- పూడ్చలేనిదని పేర్కొన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కమ్యూనిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తాను ఎన్ఎస్‌యూఐ నాయకుడిగా ఉన్నప్పుడు తొలిసారి సురవరం సుధాకర్‌రెడ్డిని కలిసినట్లు- టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఇటీవల సీపీఐ రాష్ట్ర కార్యాలయం ప్రారంభోత్సవంలో మళ్లీ కలిసినట్లు- చెప్పారు. కమ్యూనిజం ఎప్పుడూ సజీవంగా ఉంటుందన్నారు. సురవరం నిబద్ధతతో రాజకీయాలు నడిపారన్నారు. ఆయన జీవితం ఎంతో మందికి ఆదర్శమని పేర్కొన్నారు.

# గుత్తా అధ్యక్షతన మండలి బిఎసి సమావేశం

### చర్చించాల్సిన అంశాలపై ఎజెండా ఖరారు



హైదరాబాద్,ఆగస్ట్30:తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అధ్యక్షతన, ఆయన ఛాంబర్ లో బిజినెస్ అడ్వైసరి కమిటీ, సమావేశం జరిగింది. ఈ సమావేశానికి డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, శాసన సభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు , డిప్యూటీ- చైర్మన్ బండ ప్రకాష్ , శాసన మండలి ప్రతిపక్షనేత మధుసూధనాచారి, చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి , ఎమ్మెల్సీలు మహేష్ కుమార్ గౌడ్, నెల్లికంటి సత్యం , తెలంగాణ లేజిస్లేచర్ సెక్రెటరీ డా. నరసింహా చార్యులు తదితరులు పాల్గొన్నారు.
ఈ సమావేశంలో మండలిలో చర్చించాల్సిన ఎజెండాను ఖరారు చేశారు. మండలికి సంబంధించి ప్రత్యేకంగా బిఎసి సమావేశం నిర్నయం తీసుకోవడం విశేషం.

## సిఎం రేవంత్‌తో సిఎస్ భేటీ

హైదరాబాద్,ఆగస్ట్30:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు శాసనసభ చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణా రావు సర్వీసును 7 నెలలు పొడిగిస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ అయిన నేపథ్యంలో ముఖ్యమంత్రి ని కలిశారు. తన సర్వీసును పొడగించినందుకు ఆయన సిఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.



# గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ నిరసన

### ఎరవుల కొరతపై విమర్శలు
### పిసి ఘోష్ కాదు..సిసిసి ఘోష్ అంటూ ఎద్దేవా
### కాళేశ్వరం మొదలు అన్ని అంశాలపైచర్చకు సిద్దం
### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ వెల్లడి



**హైదరాబాద్,ఆగస్ట్30:**
శనివారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న ఎరువుల సంక్షోభంపై భారత రాష్ట్ర సమితి వినూత్న నిరసన
చేపట్టింది. గన్‌పార్క్ వద్ద అమరులకు నివాళి అర్పించి అసెంబ్లీకి వచ్చారు. అమరుల స్థూపం వద్ద కాసేపునిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇందులో భాగంగా కనీసం 15 రోజులపాటు- అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆయన గన్‌పార్క్ వద్ద మీడియాతో మాట్లాడారు.. అసెంబ్లీ సమావేశాలు కనీసం 15 రోజులు లేదా అంతకు మించి నిర్వహించినా తాము సిద్ధమే అని కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశాన్ని సభలో పెట్టినా.. అన్నింటికీ సరైన సమాధానం ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగం నుంచి మొదలుకొని ఏ అంశం పైననైనా సభలో చర్చకు పెడితే ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు- పేర్కొన్నారు. వ్యవసాయ విస్తీర్ణంతో పాటు- వ్యవసాయ సంక్షేమానికి మాజీ సీఎం కేసీఆర్ చేసిన కార్యక్రమాలు, పథకాల గురించి వివరిస్తామని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం గురించి కూడా సమాధానం చెబుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. అది పీసీ ఘోష్ కమిషన్ కాదు, అది కాంగ్రెస్ పార్టీ వేసుకున్న పీసీసీ ఘోష్ కమిషన్ అని కేటీఆర్ విమర్శించారు.
వ్యవసాయ రంగం నుంచి మొదలుకొని ఏ అంశం పైననైనా సభలో చర్చకు పెడితే ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాము. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం గురించి కూడా సమాధానం చెబుతాం. అసమ్మతి ఎమ్మెల్యేలకు సంబంధించిన అంశంలో స్పీకర్ ఏ నిర్ణయం తీసుకుంటారో చూద్దాం. ఇప్పటికే అసమ్మతి ఎమ్మెల్యేలకు సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోంది, ఏ నిర్ణయం తీసుకుంటారో చూద్దాం అని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు శాసనసభను తమకు అనుకూలంగా ఉండేలా నడిపించే ప్రయత్నం చేస్తోంది. రైతుల సమస్యల పైన, రాష్ట్రంలో ఉన్న ఎరువుల సంక్షోభం పైన మాట్లాడటం లేదు. 10 సంవత్సరాల పాటు కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏ రోజు కూడా ఇలాంటి ఎరువుల కొరత రాలేదు. రైతులు లైన్లలో నిలబడాల్సిన దుస్థితి రాలేదు. మరి ఎందుకు ఈరోజు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చెప్పులను లైన్లో పెట్టడం, ఆధార్ కార్డులను లైన్లో పెట్టే పరిస్థితి వచ్చింది? పండుగ రోజు కూడా రైతులు ఎరువుల కోసం లైన్లలో నిలబడి, వర్షంలో తడిసి ఇబ్బందులు పడే పరిస్థితి ఎందుకు వచ్చింది? పంట నష్టపోయిన రైతుల గురించి కానీ, భారీ వర్షాల వల్ల ఇబ్బందుల గురించి గానీ సుదీర్ఘంగా చర్చించే అవకాశం అసెంబ్లీలో ఇవ్వండి. రాష్ట్రంలో ఉన్న





వ్యవసాయ సంక్షోభం పైన అసెంబ్లీలో చర్చ పెట్టాలి అని కేటీ-ఆర్ డిమాండ్ చేశారు. 600కు పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. 75 లక్షల మంది రైతులు ఈరోజు అవస్థల్లో ఉన్నారు. రైతులకు కాంగ్రెస్ చేసిన మోసంపైన అసెంబ్లీలో చర్చ జరగాలి. ఆరు గ్యారెంటీ-ల నుంచి 420 హామీల అమలు వైఫల్యాల దాకా అన్ని అంశాలపైన చర్చిద్దాం. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వల్ల వారు ఇబ్బందులు పడుతున్నారు, వాటి పైన చర్చ జరగాలి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తమకు అనుకూలంగా ఉండే ఒకటి రెండు అంశాల పైననే మాట్లాడే ప్రయత్నం చేస్తోంది. ప్రజల కష్టాలు, సమస్యల పైన చర్చలకు అసెంబ్లీ వేదిక కావాలి. కనీసం 15 రోజులపాటు- అసెంబ్లీ సమావేశాలు జరగాలి. కాళేశ్వరంతో పాటు- అన్ని అంశాల పైన సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. పీసీ ఘోష్ కమిషన్ పైన కూడా కాంగ్రెస్ పార్టీకి సమాధానం చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాం అని కేటీఆర్ స్పష్టం చేశారు

# మాగంటి గోపీనాథ్ ప్రజల మనిషి

### ఆయన కుటుంబానికి అండగా ఉంటాం
### సంతాప చర్చలో కెటిఆర్ వెల్లడి



హైదరాబాద్,ఆగస్ట్30(: జీవించినంత కాలం మాగంటి గోపీనాథ్ మాస్ లీడర్, డైనమిక్ లీడర్‌గా పని చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. శాసనసభలో మాగంటి గోపీనాథ్ సంతాప తీర్మానం సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఈ సభలో సోదరుడు, సహచరుడు, హైదరాబాద్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపీనాథ్ సంతాప తీర్మానం ప్రవేశపెట్టాల్సి వస్తదని కలలో కూడా అనుకోలేదు. జీవించి ఉన్నంతకాలం ఆయన అనారోగ్యం గురించి చెప్పుకోలేదు. గుమ్మనంగా ఉంటూ తన వ్యక్తిగతమైన ఆరోగ్య విషయాలను చాలా రహస్యంగా ఉంచారు. కానీ పబ్లిక్ పరంగా చాలా యాక్టివ్‌గా ఉండేవారు. హైదరాబాద్ నగరంలో జూబ్లీహిల్స్ అంటేనే సంపన్నులు నివసించే ప్రాంతం అని పేరు. కానీ అక్కడ ఉండేది మొత్తం పేద ప్రజలు. బస్తీలతో కూడిన ఏరియా. అలాంటి ఏరియాను మాగంటి గోపీనాథ్ ఎంతో అభివృద్ధి చేశారని కేటీఆర్ కొనియాడారు. హైదరాబాద్‌లోని హైదర్‌గూడలో గోపీనాథ్ జన్మించారు. ఇక్కడే చదవుకుని ఉస్మానియాలో డిగ్రీ చేశారు. ఎన్టీఆర్‌కు వీరాభిమానికిగా టీడీపీలో అడుగుపెట్టారు. బషీర్‌బాగ్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ నివాసం ఉండేది మేం. ప్రస్తుతం ఉన్న అమర జ్యోతి ముందు ఓ కటౌట్ కనబడేది.. నిలువెత్తు కృష్ణుడు, రాముడు రూపంలో ఎన్టీఆర్ కటౌట్ ఉండేది.. దాని కింద మాగంటి గోపీనాథ్ అని రాసి ఉండేది. అప్పటు-÷-నంచే తనకంటూ ఒక ప్రత్యేకత సంపాదించుకున్నారు గోపీనాథ్ అని కేటీఆర్ తెలిపారు. విద్యార్థి దశ నుంచి క్రియాశీలంగా రాజకీయాల్లో ఉన్నారు గోపీనాథ్. ఒక పార్టీని, నాయకుడిని నమ్ముకుంటే.. ఎన్టీఆర్ నాయకత్వంలో.. కేసీఆర్ నాయకత్వంలో కష్టమొచ్చినా నష్టమొచ్చినా పని చేశారు. ఎమ్మెల్యేగా సేవలందించారు. హ్యాట్రిక్ కొట్టడం ఎమ్మెల్యేలకు అంత సులువు కాదు. అది గోపీనాథ్‌కు సాధ్యమైంది. మాదాపూర్ ఏరియాలో చాలా చిన్న ఇంట్లో గోపీనాథ్ నివాసం ఉన్నారు. గోపీనాథ్ ఎప్పుడూ కూడా గుమ్మనంగా ఉండేవారు. ముగ్గురు పిల్లలు 21 ఏండ్ల లోపే. ఎవరూ సెటిల్ కాలేదు పెళ్లిల్లు కాలేదు. ఆయన ఇల్లు చూసి బాధపడ్డాం. బతుకమ్మ చీరలను ప్రారంభించే కంటే ముందు.. తన నియోజకవర్గంలో బతుకమ్మ పండుగకు చీర పెట్టే సంస్కృతి తీసుకొచ్చారు గోపీనాథ్. నియోజకవర్గంలో గోపన్న అని పిలుచుకుంటారు. ప్రజలతో నిత్యం మమేకమయ్యేవారు గోపీనాథ్ అని కేటీఆర్ గుర్తు చేశారు.
ఎస్పీఆర్ హిల్స్‌లో ఓ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తే.. దాన్ని అడ్డుకుని పిల్లలకు గ్రౌండ్‌గా తీర్చిదిద్దారు. బతుకమ్మ వేడుకలు, రంజాన్, క్రిస్మస్ వేడుకలను ఆ గ్రౌండ్‌లో నిర్వహించారు. బతికినంత కాలం మాస్ లీడర్‌గా డైనమిక్‌గా ఉన్నారు. స్పందించే గుణం ఎక్కువ గోపీనాథ్‌కు. కేసీఆర్‌కు నమ్మిన విధేయుడిగా పని చేశారు. ఆయన మరణం పార్టీకి, జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి తీరని లోటు-. గోపీనాథ్ కుటుంబానికి మా పార్టీ పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# రెండు రోజులంటే ఎలా

### కాళేశ్వరంతో చర్చకే ప్రాధాన్యం
### వరదలపై చర్చిద్దామంటే బురదరాజకీయం
### అందుకే బిఏసి నుంచి వాకౌట్ చేశాం
### బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

హైదరాబాద్,ఆగస్ట్30: రెండు రోజులే అసెంబ్లీ నడిపిస్తామని ప్రభుత్వం అంటోందని, ప్రజా సమస్యలపై చర్చించకుండా పారిపోతున్నారని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. బీఏసీ నుంచి వాకౌట్ చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వరదల గురించి చర్చిద్దామంటే బురద రాజకీయాలు చేస్తున్నారు. అసెంబ్లీ సమావేశాలు 15 రోజుల పాటు– నిర్వహించాలని బీఏసీలో కోరాం. వరద నష్టాలు, ఎరువుల కొరత, గురుకులాల్లో వందకుపైగా మరణాలు, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి అసెంబ్లీలో చర్చించాలని కోరాం అని హరీశ్‌రావు తెలిపారు. వరదల మీద మాట్లాడుదామని అంటే.. వరదలు ప్రాధాన్యత కాదు బురద రాజకీయాలు మాట్లాడుకుందామని కాంగ్రెస్ ప్రభుత్వం అంటున్నదని హరీశ్‌రావు పేర్కొన్నారు. రెండే రోజులు అసెంబ్లీ జరిపి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోవాలని చూస్తుందని ఆయన ధ్వజమెత్తారు. వరదలు, ఎరువుల మీద చర్చించాలని బీఏసీ సమావేశంలో మేం కోరాం. కానీ ఆ రెండింటి మీద చర్చించరట. అందుకే బీఏసీ నుంచి వాకౌట్ చేశాం. పదేండ్ల బీఆర్ఎస్ హయాంలో లేని సమస్య ఇప్పుడు ఎందుకు వచ్చింది. వరదలు, యూరియా కొరతపై మాట్లాడాలని బీఆర్ఎస్ ప్రతిపాదించింది. ఈ రెండు అంశాలపై మాట్లాడాలని మేం కోరాం. వీటితో పాటు– గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేక వైరల్ జ్వరాలతో బాధపడుతున్నారు. అంటు– రోగాల మీద, గురుకులాల్లో కనీస సౌకర్యాలపై, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై, ఫోర్త్ సీటి పేరు మీద జరుగుతున్న అక్రమాలు.. సీఎం కుటు–ంబ సభ్యుల పాత్రపై, ధాన్యం కుంభకోణంపై.. బాధ్యులపై, ప్రభుత్వ ఉద్యోగుల టీ–ఏ, డీఏలు, పీఆర్సీపై, గోదావరి బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై, హైడ్రా కూల్చివేతలు పేదలు పడుతున్న భాదలు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో కనీస సౌకర్యాలపై చర్చించాలని కోరాం. వీటికి ప్రభుత్వం అంగీకరించలేదు. దురదృష్టం ఏంటంటే రెండే రోజులు అసెంబ్లీ జరుపుతామని



అంటున్నారు. అంటే ఇవాళ రేపు, ప్రజా సమస్యల మీద చర్చించకుండా సభను వాయిదా వేసుకొని పారిపోతున్నారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ప్రభుత్వ ధోరణి చూస్తే కాళేశ్వరం కమిషన్ రిపోర్టు పెట్టి బురద రాజకీయాలకు పాల్పడే ఆలోచనలో కనబడుతున్నారు. దాని మీద చర్చకు సిద్ధం.. పీపీటీకి అవకాశం ఇవ్వండి.. ఒక్క రోజు కాదు నాలుగు రోజులు మాట్లాడుకుందాం అని చెప్పాం. కానీ కష్టాల్లో ఉన్న రైతులు, వరద బాధితులపై మాట్లాడాలంటే ముందుకు రావడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు విమర్శలు చేశారు. రేపు ఒక్క రోజే బీసీ బిల్లు, కాళేశ్వరం రిపోర్టుపై చర్చించి.. తర్వాత అసెంబ్లీ వాయిదా వేసుకుని పోతారట. ప్రజా సమస్యలు, రైతు సమస్యలపై ప్రభుత్వానికి చీమకుట్టినట్టు– కూడా లేదు. ఎరువుల మీద చర్చించడానికి, వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావడం లేదు. ప్రజాపాలన అంటే ప్రతిపక్షాల గొంతు నొక్కడమేనా..? ఎజెండా నిర్ణయించకపోవడమేనా..? ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. అర్థంపర్థం లేకుండా బీఏసీ సమావేశం జరిగింది. కేవలం బురద రాజకీయాలే తమకు ప్రాధాన్యత అన్న ధోరణిలో ప్రభుత్వం ఉందని హరీశ్‌రావు మండిపడ్డారు.

## కాళేశ్వరం, బిసి బిల్లుపై నేడు చర్చ

### మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్30: అసెంబ్లీ సమావేశాలు ఎన్నిరోజులు నిర్వహించాలనే దానిపై ఆదివారం నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.
శాసనసభ వ్యవహారాల కమిటీ– (బీఏసీ) సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఆదివారం సభలో చర్చ జరుగుతుందన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆదివారం సభలో పెడతాం. కాళేశ్వరంపై సభలో భారత రాష్ట్రసమితి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు స్పీకరే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. అన్ని అంశాలపై చర్చ చేయాలంటే.. నాలుగైదు రోజుల తర్వాత సభ నడుపుతాం. గణేష్ నిమజ్జనం, వరదల దృష్ట్యా సభను వాయిదా వేయాలని శ్రీధర్‌బాబు తెలిపారు. అయితే బీఏసీ సమావేశం నుంచి భారత రాష్ట్ర సమితి వాకౌట్ చేసింది. ఎరువుల కొరత, వరదలు, రైతుల సమస్యలపై చర్చ జరగాలని భారత రాష్ట్ర సమితి నేతలు డిమాండ్ చేశారు. స్పష్టమైన హామీ రాకపోవడంతో బీఏసీ నుంచి ఆ పార్టీ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు.

## కల్కాజీ ఆలయ సేవకుడు దారుణ హత్య

### ఢిల్లీలో ప్రజలు క్షేమంగా లేరని కేజ్రీవాల్ వ్యాఖ్య

న్యూఢిల్లీ,ఆగస్ట్30: ఢిల్లీలోని కల్కాజీ ఆలయంలోని సేవకుడు దారుణ హత్యకు గురయ్యారు. ఈ ఘటనపై ఆ రాష్ట్ర మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ అధికార బిజెపి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో హత్యలు జరుగుతున్నా బిజెపి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన మండిపడ్డారు. అసలు ఢిల్లీలో ఎవరైనా సురక్షితంగా ఉన్నారా అని కేజ్రీవాల్ ప్రశ్నించారు. ఆలయంలో సేవకుడిని హత్య చేసేముందు ఆ దుర్మార్గుల చేతుల వణకలేదా? అని ఆయన ప్రశ్నించారు. ఇది శాంతి భద్రతల వైఫల్యం కాకపోతే మరేమిటి అని ఆయన ఎక్స్ లో బిజెపి ప్రభుత్వాన్ని నిలదీశారు. బిజెపి నాలుగు ఇంజన్లు ఢిల్లీని ఇంతటి స్థితికి తీసుకువచ్చాయి. ఇప్పుడు దేవాలయాల్లో కూడా ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఢిల్లీలో ఎవరైనా సురక్షితంగా ఉన్నారా? లేదా అని కేజ్రీవాల్ ప్రశ్నించారు. ఈ సేవకుడి పేరు యోగేంద్ర సింగ్. ఢిల్లీలో పరిస్థితి రోజురోజుకీ దిగజారుతోంది అని ఆప్ ఢిల్లీ అధ్యక్షుడు సౌరభ్ భరద్వాజ్ అన్నారు. రాష్ట్రంలోని పోలీసులు రాజకీయ పనులతో బిజీగా ఉన్నారు. పోలీసులు చట్టాలను గౌరవించే ప్రజలను బెదిరిస్తారు. దొంగలు, గూండాలు, గ్యాంగ్‌స్టర్లకు పోలీసులంటే
అస్సలు భయం ఉండదు. డబ్బుతోనే ప్రతిదాన్ని నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నారు.

## మరో ఏడుగురు మావోల లొంగుబాటు

ములుగు,ఆగస్ట్30: ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ సమక్షంలో శనివారం నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఏడుగురు సభ్యులు లొంగిపోయారు. జిల్లా పోలీసులు, సీఆర్పీఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం సంయుక్తంగా పోరు కన్నా ఊరు మిన్న – మన ఊరికి తిరిగి రండి' పేరిట అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు
శాఖ కల్పిస్తున్న పునరావాస సదుపాయాల గురించి వివరిస్తున్నారు. వీటి గురించి తెలుసుకున్న నిషేధిత మావోయిస్టు పార్టీలో వివిధ హోదాలలో పనిచేస్తోన్న నలుగురు మహిళలు సహా ఏడుగురు సభ్యులు నక్సలిజాన్ని విడిచిపెట్టి ప్రశాంతమైన జీవితం గడపాలనే ఉద్దేశంతో ఎస్పీ ఎదుట లొంగిపోయారు. వీరిలో ఏరియా కమిటీ– సభ్యుడు(ఆఈః) తాటి ఉంగి, ముగ్గురు పార్టీ సభ్యులు కొడ్మె సుక్కు, పోడి భీమ్, కుంజం వరలక్ష్మి, పద్మం మరో ఇద్దరు ఉన్నారు.

# ట్రంప్ సుంకాలు చట్టవిరుద్ధం

### అమెరికా ఫెడరల్ కోర్టు తీర్పు

వాషింగ్టన్,ఆగస్ట్30: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు చట్టవిరుద్ధమని అమెరికా ఫెడరల్ కోర్టు తీర్పునిచింది. టారిఫ్‌లను విధించేందుకు అధ్యక్షుడికి విస్తత అధికారాలు లేవని స్పష్టం చేస్తూ, ఓ ఫెడరల్ అప్పీల్స్ కోర్టు సంచలన వాఖ్యలు చేసింది. ఈ తీర్పుపై డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇది అత్యంత పక్షపాతంతో కూడుకున్న నిర్ణయమని, దీనిపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేస్తామని ఆయన తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొన్నారు. ఈ తీర్పు ఇలాగే కొనసాగితే, అది అమెరికాను నాశనం చేస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. కాగా ట్రంప్ సుప్రీంకోర్టుకు అప్పీల్ చేసుకునేం దుకు వీలుగా ఈ తీర్పు అమలును అక్టోబర్ 14 వరకు కోర్టు నిలిపివేసింది. అప్పటివరకు ప్రస్తుతం ఉన్న టారిఫ్‌లు యథావిధిగా అమల్లో ఉంటాయి. ఈ తీర్పు సుప్రీంకోర్టులో కూడా నిలబడితే, భారత్‌పై విధించిన 25 శాతం ప్రతిస్పందన సుంకం రద్దవుతుంది.ట్రంప్ సుంకాలు చట్టవిరుద్ధం.. అమెరికా ఫెడరల్ కోర్టు
??వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు చట్టవిరుద్ధమనిఅమెరికా ఫెడరల్ కోర్టు తీర్పునిచింది. టారిఫ్‌లను విధించేందుకు అధ్యక్షుడికి విస్తత అధికారాలు లేవని స్పష్టం చేస్తూ, ఓ ఫెడరల్ అప్పీల్స్ కోర్టు సంచలన వాఖ్యలు చేసింది. ఈ తీర్పుపై డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇది అత్యంత పక్షపాతంతో కూడుకున్న నిర్ణయమని, దీనిపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేస్తామని ఆయన తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొన్నారు. కాగా ట్రంప్ సుప్రీంకోర్టుకు అప్పీల్



చేసుకునేందుకు వీలుగా ఈ తీర్పు అమలును అక్టోబర్ 14 వరకు కోర్టు నిలిపివేసింది. అప్పటివరకు ప్రస్తుతం ఉన్న టారిఫ్‌లు యథావిధిగా అమల్లో ఉంటాయి. ఈ తీర్పు సుప్రీంకోర్టులో కూడా నిలబడితే, భారత్‌పై విధించిన 25 శాతం ప్రతిస్పందన సుంకం రద్దవుతుంది.

## రామాయణపై ఆసక్తికర విషయాలు

### జటాయువు ప్రవేశంలో మొదటి భాగం ముగింపు

ముంబై,ఆగస్ట్30: రెండు భాగాలుగా, 4వేల కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న రామయణపై ఆసక్తికర వార్తలు వస్తున్నాయి. రెండు భాగాలుగా రానున్న ఈ చిత్రాన్ని సుమారు రూ.4000 కోట్లతో రూపొందించనున్నారు. ప్రపంచమంతా ఈ ఇతిహాసాన్ని చూడాలన్న లక్ష్యంతోనే భారీ స్థాయిలో రూపొందిస్తున్నాం. హాలీవుడ్ చిత్రాలకు అయ్యే ఖర్చు కంటే ఇది తక్కువే అని నేను భావిస్తున్నాను. తరాలు మారినా, యుగాలు మారినా రామాయణం ఎప్పటికీ గొప్ప ఇతిహాసమే అని నిర్మాత నమిత్ మల్హోత్ర చెబుతున్నారు. ఇకపోతే ఏదైనా సినిమాను, కథను రెండు భాగాలు చెప్పాల్సి వచ్చినప్పుడు మొదటి భాగం ఎక్కడ ముగిస్తారన్నది చాలా ముఖ్యం 'బాహుబలిని కట్టప్ప ఎందుకు చంపాడు' అన్న ప్రశ్న 'బాహుబలి' విజయంలో కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు అందరికీ తెలిసిన ఇతిహాస గాథను బాలీవుడ్‌లో 'రామాయణ'గా తీర్చిదిద్దుతున్న సంగతి తెలిసిందే. రెండు భాగాలుగా రానున్న ఈ మూవీ ఫస్ట్ పార్ట్ వచ్చే ఏడాది దీపావళి కానుకగా విడుదల కానుంది. మరి ఈ భాగం ఏ సన్నివేశంతో ముగిస్తారన్న ఆసక్తి అందరిలోనూ నెలకొంది. దానిపైనే చిత్ర బృందం స్పష్టత ఇచ్చింది. రాముడికి సీత జాడ గురించి 'జటాయువు' ఇచ్చే సందేశంతో ఫస్ట్ పార్ట్‌ను ముగిస్తారట. 'రామాయణ మొదటి భాగం జటాయువు మరణంతో ముగుస్తుంది. జటాయువుకు అమితాబ్ బచ్చన్ వాయిస్ ఓవర్ ఇస్తారు. ఈ సన్నివేశంతో సీతాదేవిని ఎవరు అపహరించారో రాముడికి తెలుస్తుంది. అసలు యుద్ధం పార్ట్–2లో ఉంటుందని చిత్ర బృందం తెలిపింది. ఈ చిత్రంలో రావణాసురుడి పాత్రను కన్నడస్టార్ యశ్ పోషిస్తున్న సంగతి తెలిసిందే. రావణుడి క్రూరత్వం, దయ, కనికరంలేని రాక్షస రాజుగా ఈ పాత్రను పూర్తిగా ఆవిష్కరిస్తారట. అందుకోసం ప్రత్యేకంగా కొన్ని సన్నివేశాలను డిజైన్ చేసున్నారు. అసలు రావణబ్రహ్మ నేపథ్యాన్ని ఒళ్లుగగురుపొడిచేలా తెరపై ఆవిష్కరించనున్నారు. ఈ విషయాన్ని రామాయణ టీ–మ్ స్వయంగా పంచుకుంది. దాదాపు రూ.4 వేల కోట్లతో తెరకెక్కుతున్న 'రామాయణ'కు నితీశ్ తివారి దర్శకత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే. రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ (శశిస ఔశుస), సీతగా సాయి పల్లవి నటిస్తున్నారు. తొలిభాగం 2026 దీపావళికి, రెండోభాగం 2027 దీపావళికి రానున్నాయి.

# జస్టిస్‌సుదర్శన్‌రెడ్డికి లెఫ్ట్ మద్దతు

### ఆయన గెలుపు అవసరముందని వెల్లడి
### ఐదు వామపక్షాల విజ్ఞప్తి

న్యూఢిల్లీ,ఆగస్ట్30: ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేస్తున్న జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని వామపక్షాలు పూర్తిగా బలపరిచాయి. ఆయనను తాము పూర్తిగా బలపరుస్తున్నామని సిపిఐ(ఎం), సిపిఐ, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ (ఆర్ఎస్‌పి), అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ (ఎఐఎఫ్‌బి) తెలిపాయి. అన్నింటికన్నా జాతీయ ప్రయోజనాలే మిన్నగా భావించి, రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని చేసిన ప్రమాణాన్ని గుర్తు చేసుకుని, జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి ఓటు– వేయాల్సిందిగా ఐదు వామపక్షాల నేతలు ఉప రాష్ట్రపతిని ఎన్నుకునే పార్లమెంట్ సభ్యులను కోరారు. ఈ మేరకు సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబీ, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, ఆర్ఎస్‌పి ప్రధాన కార్యదర్శి మనోజ్ భట్టాచార్య, ఎఐఎఫ్‌బి ప్రధాన కార్యదర్శి జి.దేవరాజన్ సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ప్రముఖ న్యాయ నిపుణుడు, భారత రాజ్యాంగం కీలక విలువలైన ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, సమానత్వం పట్ల ఆయనకు గల అచంచలమైన నిబద్ధతకుగానూ ప్రజల్లో గౌరవాభిమానాలు మెండుగా వున్నాయి. ఉప రాష్ట్రపతి ఎన్నిక అంటే కేవలం గణాంకాలు కాదు, భవిష్యత్ భారతం గురించి
ప్రాధమికంగా రెండు భిన్నమైన అభిప్రాయ ధోరణుల మధ్య గల పోటీని ఇది ప్రతిబింబిస్తోంది. సెక్యులరిజాన్ని పరిరక్షిస్తూ రాజ్యాంగ ప్రజాస్వామ్యాన్ని మన దేశం కొనసాగించాలా లేక హిందూత్వ నియంతృత్వ దేశం స్థాయికి దిగజారిపోవాలా అనేది తేల్చుకోవాల్సి వుంది. ఒక పక్క మన సమకాలీన సంస్కృతిని పరిరక్షించేందుకు చేస్తున్న పోరాటం. మరోపక్క ఉప రాష్ట్రపతి, ఎన్నికల కమిషన్, గవర్నర్లు, తదితర రాజ్యాంగ పదవులను దుర్వినియోగం చేయడం ద్వారా నియంతృత్వాన్ని అమలుచేసేందుకు, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేందుకు బిజెపి నేతృత్వంలో ఎన్‌డిఎ ప్రభుత్వం సాగిస్తున్న ప్రయత్నాలను ప్రతిఘటించేందుకు చేస్తున్న పోరాటం ఇదని వామపక్షాలు ఆ ప్రకటనలో పేర్కొన్నాయి. అందువల్ల అన్నింటికంటే జాతీయ ప్రయోజనాలే మిన్నగా భావించి ఈ ఎన్నికల్లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలని వామపక్షాల నేతలు ఆ ప్రకటనలో కోరారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాల్సిం దిగా కోరుతూ లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలందరికీ లేఖలు రాయనున్నట్లు– జస్టిస్



బి.సుదర్శన్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఉప రాష్ట్రపతిగా పనిచేసే అవకాశం కల్పిస్తే, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముంబయిలో జరిగిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇండియా బ్లాక్ కూటమికి వెలుపల గల వ్యక్తులు కూడా తనకు మద్దతునిచ్చేందుకు ముందుకు రావడం పట్ల కృతజ్ఞుడినని ఆయన చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణ, దేశ భవిష్యత్ కోసమే తనకు ఇండియా బ్లాక్ మద్దతిస్తున్నట్లు– తెలిపారు. అంతకుముందు ఆయన శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ థాకరే, ఎన్‌సిపి (ఎస్‌పి) అధ్యక్షుడు శరద్ పవార్‌లను కలిశారు. సెప్టెంబరు 9న జరగనున్న ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఇరు పార్టీలు తనకు మద్దతి వ్వాలని కోరారు. ఈ భేటీ–లో మహారాష్ట్ర పిసిసి అధ్యక్షులు హర్షవర్ధన్, ముంబయి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వర్ధ గైక్వాడ్, ఎన్‌సిపి ఎంపి సుప్రియా సూలే, పలువురు ఎంపిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తనకు అనుకూలంగా శివసేన, ఎన్‌సిపి ఎంపిలు ఓటు– వేసేలా సహకరించాలని సుదర్శన్ రెడ్డి కోరారు.

## కోటంరెడ్డి హత్యకు కుట్ర

నెల్లూరు,ఆగస్ట్30: ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డిపై దాడి చేసేందుకు జరిగిన కుట్ర వ్యవహారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలను కుదిపేస్తోంది. ఈ కుట్ర చేసిందెవరు? ఆ కుట్ర వెనుక ఉన్నది ఎవరు? అనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న పోలీసులు.. కోటంరెడ్డి హత్య కుట్ర వీడియోపై లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. వీడియోలో ఉన్న వారిలో ఒకరు ప్రస్తుతం జైలులో ఉండగా.. మరో నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు– సమాచారం అందుతోంది. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి హత్యకి కుట్రపై పోలీసులు ముమ్మర దర్యాప్తు చేపట్టారు. వీడియోలో ఉన్నది రౌడీషీటర్ శ్రీకాంత్ ముఖ్య అనుచరుడు జగదీశ్, మహేశ్, వినీత్, జకీర్, రాజశేఖర్ రెడ్డిగా గుర్తించారు. వారంతా పాత నేరస్థులు అని నిర్ధారించారు. గతంలో పలు నేరాలకి పాల్పడినట్లు– పోలీసులు వెల్లడించారు. జగదీశ్ ఇటీవల అరెస్ట్ అయ్యి, గంజాయి కేసులో రిమాండ్‌లో ఉన్నాడు. మిగిలిన నలుగురుని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలో ఉన్న అంశం, కుట్ర వెనుక ఎవరున్నారనే వాటిపై పోలీసులు లోతైన దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలాఉంటే.. ఈ వీడియో వైరల్ అవడంతో రాష్ట్ర రాజకీయం ఒక్కసారిగా హీటెక్కింది. హోంమంత్రి అనిత వెంటనే ఎమ్మెల్యే కోటంరెడ్డికి ఫోన్ చేశారు. ప్రభుత్వం మొత్తం అండగా ఉంటు–ందని, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. కోటంరెడ్డి అనుచరులు, టీడీపీ శ్రేణులు ఆయన కార్యాలయం వద్దకి ఒక్కొక్కరిగా చేరుకుంటున్నారు.

## కుప్పం చేరుకున్న కృష్ణమ్మ

### పరమసముద్రం వద్ద బాబు జలహారతి
### నీటి చేరికతలో సీమ వాసుల్లో ఆనందం

చిత్తూరు,ఆగస్ట్30: సొంత నియోజకవర్గం చిత్తూరు జిల్లా కుప్పం పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ కుప్పం మండలం పరమసముద్రం చెరువు వద్ద హంద్రీనీవా జలాలకు సీఎం జలహారతి ఇచ్చారు. పంచెకట్టుకుని సంప్రదాయ పద్ధతిలో కృష్ణమ్మకు జలహారతి కార్యక్రమంలో పాల్గొన్నారు సీఎం చంద్రబాబు.. వేద మంత్రోచ్చారణల మధ్య కృష్ణమ్మకు పసుపు, కుంకమ సమర్పించి జలహారతి ఇచ్చారు.. ఈ జలహారతి కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కుప్పం స్థానిక టీడీపీ నేతలు, ప్రజలు పాల్గొన్నారు.. తమ నియోజకవర్గానికి కృష్ణా జలాలు రావడంపై సంతోషాన్ని వ్యక్తం చేస్తూ.. జై చంద్రబాబు... జైజై చంద్రబాబు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు కుప్పం ప్రజలు..కుప్పంలో స్త్రీ శక్తి బస్సులో ప్రయాణించారు ముఖ్యమంత్రి చంద్రబాబు .. మహిళలు, రైతులతో కలిసి బస్సులో ప్రయాణించారు.. కుప్పం బ్రాంచ్ కెనాల్ వరకు మహిళలు, రైతులతో సంభాషిస్తూ బస్సులో ప్రయాణం చేశారు. స్త్రీ శక్తి పేరుతో అందిస్తున్న ఉచిత బస్సు సదుపాయం ఎలా ఉందని మహిళలను అడిగి తెలుసుకున్నారు.. తాము ఎక్కడికి వెళ్లినా ఇబ్బంది లేకుండా... ఫ్రీ బస్సులో వెళు న్నామని ఆనందం వ్యక్తం చేశారు మహిళలు.. చక్కటి సదుపాయాన్ని కల్పించారని.. తమకు డబ్బులు ఆదా అవుతున్నాయని సీఎంతో చెప్పారు.. హంద్రీ – నీవా ద్వారా కృష్ణా నీళ్లు తొలిసారి కుప్పానికి వచ్చాయి.. కాల్వల్లో నీళ్లు చూశారా..? చెరువులు నిండాయా అంటూ చంద్రబాబు ఆరా తీశారు.. తొలిసారి కుప్పానికి కృష్ణమ్మ వచ్చిందని... చాలా సంతోషంగా ఉందని రైతులు, మహిళలు సీఎం చంద్రబాబు తెలియజేశారు.. మొత్తంగా సీమ ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరింది. కరువు సీమ కాదు.. ఇక నుంచి ధాన్య రాశులను పండించే రతనాల సీమ అని చెప్పుకునే సమయం ఆసన్నమైంది. కృష్ణా జలాలు కుప్పం చేరటమే అందుకు కారణం. శ్రీశైలం నుంచి కృష్ణమ్మ వందల కిలోమీటర్లు ప్రయాణించి కుప్పం చేరుకోవడంతో రాయలసీమలో ఆనందోత్సాహం
నెలకొంది. కృష్ణా జలాలు కుప్పం చేరిన వేళ జలహారతి ఇచ్చేందుకు సీఎం చంద్రబాబు శుక్రవారం కుప్పం చేరుకున్నారు. సీమకు పూర్తిస్థాయిలో కృష్ణా జలాలు అనే కలను చంద్రబాబు నిజం చేశారని కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు. సీమలో ప్రాజెక్టులు మొదలుపెట్టింది ఎన్టీఆర్ అయితే వాటిని ముందుకు తీసుకువెళ్లింది చంద్రబాబు నాయుడు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అతి తక్కువ వర్ష పాతం ఉండే సీమ జిల్లాల్లో నీళ్లతోనే సీమ ప్రజల స్థితిగతులు మారుతాయని హంద్రీ నీవాకు ఉమ్మడి రాష్ట్రంలో 1999 జులై 9 చంద్రబాబు శంకుస్థాపన చేశారు. 2014 నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం భారీ ఎత్తున సాగునీటి ప్రాజెక్టులపై నిధుల ఖర్చు చేయడం వల్ల ఇవాళ హంద్రీనీవా నీళ్లు చిత్తూరు జిల్లాలో చివరి ఆయకట్టు– భూములకు చేరాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు. సాగు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే లక్ష్యంతో హంద్రీనీవా ప్రాజెక్టుపై 2014–19 మధ్య రూ.4,183 కోట్లు– ఖర్చు పెట్టారు చంద్రబాబు. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రికార్డు స్థాయిలో కేవలం 100 రోజుల్లో మెయిన్ కెనాల్ విస్తరణ, లైనింగ్ పనులు పూర్తి చేసి ప్రధాన కాలువ సామర్థ్యాన్ని 3850 క్యూసెక్కులకు పెంచారు. హంద్రీనీవా కాల్వ విస్తరణ పనులతో సీమకు జలకళ వచ్చింది. ఈ ప్రాజెక్టు ద్వారా మొత్తంగా 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందుతోంది. విస్తరించిన కాల్వల ద్వారా పరుగులు పెడుతున్న కృష్ణమ్మ 19 నియోజకవర్గాలను తాకింది. 10 రిజర్వాయర్‌లను నింపుతోంది. కర్నూలు జిల్లాలో కృష్ణగిరి, పత్తికొండ, అనంతపురం జిల్లాలో జీడిపల్లి, పెన్నా అహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లు నిండాయి. సత్యసాయి జిల్లాలో మారాల, గొల్లపల్లి, చెర్లోపల్లి... అన్నమయ్య జిల్లాలోని శ్రీనివాసాపురం, అడవిపల్లి రిజర్వాయర్లు నిండుతున్నాయి. అలాగే గాజుల దిన్నెకు నీరు చేరింది. హంద్రీనీవా ఆయకట్టు–లో చిట్ట చివరి జిల్లా చిత్తూరు. చిత్తూరు జిల్లాలో 16 లక్షల ఎకరాల సాగుభూమి ఉన్నా... కేవలం 6 లక్షల ఎకరాలకే సాగునీరు అందుతోంది. మిగిలిన 10 లక్షల ఎకరాలకు సాగునీరిస్తే...రైతన్నకు నీటి కొరతే ఉండదు. హంద్రీనీవా రెండో దశ పనులు పూర్తి చేసి జిల్లాలోని 2.20 లక్షల ఎకరాలకు సాగునీరు ప్రభుత్వం ఇవ్వనుంది. పీలేరు, పుంగనూరు, చంద్రగిరి, పూతలపట్టు–, చిత్తూరు, జీడీ నెల్లూరు నియోజకవర్గాల ప్రజలకు దీంతో ప్రయోజనం కలుగుతుంది. జులై 17న కర్నూలు జిల్లా మల్యాల ఎత్తిపోతల నుంచి నీటిని విడుదల చేశారు. నాటి నుంచి హంద్రీనీవా కాలువల్లో ప్రవహించిన కృష్ణమ్మ 738 కి.మీ ప్రయాణించి కుప్పానికి చేరింది. పరమ సముద్రంలో సీఎం చంద్రబాబు కృష్ణా జలాలకు హారతి ఇవ్వడంతో కల నెరవేరింది.
ప్రభుత్వ చిత్తశుద్ధి సంకల్పంతో 40 టీ–ఎంసీల నీటిని ఒక్క హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా రాయల సీమ జిల్లాలు వినియోగించుకోనున్నాయి. చెరువులు అన్ని నింపే కార్యక్రమాన్ని ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించింది. దీంతో సీమలో భూగర్భ జలాలు పెరగనున్నాయి. ఉద్యాన పంటల ఉత్పత్తులు పెంచేందుకు సాగునీటి సౌకర్యం ఎంతో దోహదం చేయనుంది.



# అల్లు అరవింద్ ఇంట విషాదం

### అల్లు రామలింగయ్య సతీమణి కన్నుమూత
### భౌతిక కాయం సదర్శించిన నివాళి అర్పించిన ప్రముఖులు



అల్లు అరవింద్ ఇంట విషాదం నెలకొంది. ఆయన తల్లి, దివంగత అల్లు రామలింగయ్య భార్య కనకరత్నమ్మ (94) కన్నుమూశారు. గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతోన్న ఆమె శనివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ఈ వార్త తెలిసిన వెంటనే చిరంజీవి కుటుంబం అల్లు అరవింద్ ఇంటికి చేరుకున్నారు. ప్రస్తుతం రామ్ చరణ్, అల్లు అర్జున్‌లు షూటింగ్ నిమిత్తం మైసూర్, ముంబయిలో ఉన్నారు. మధ్యాహ్నం వారు హైదరాబాద్ చేరుకున్నారు. కనకరత్నమ్మ మరణవార్త తెలుసుకున్న సినీ ప్రముఖులు ఆమె పార్థివదేహానికి నివాళులు అర్పించేందుకు అల్లు అరవింద్ ఇంటికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయన నివాసం వద్ద బందోబస్తు ఏర్పాటు–చేశారు. మా అత్తయ్య.. దివంగత అల్లు రామలింగయ్య భార్య కనకరత్నమ్మ శివైక్యం చెందడం ఎంతో బాధాకరం. మా కుటుంబాలపై ఆమె చూపిన ప్రేమ, ధైర్యం, జీవిత విలువలు ఎప్పటికీ మాకు ఆదర్శం. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని చిరంజీవి అన్నారు. మా అత్తయ్య.. దివంగత అల్లు రామలింగయ్య భార్య కనకరత్నమ్మ శివైక్యం చెందడం ఎంతో బాధాకరం. మా కుటుంబాలపై ఆమె చూపిన ప్రేమ, ధైర్యం, జీవిత విలువలు ఎప్పటికీ మాకు ఆదర్శం. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను‘ అని తెలిపారు. కనక రత్నమ్మ గారి జీవితం, కుటుంబం కోసం చూపిన సేవ, ప్రేమ, మరియు ధైర్యం ఎల్లప్పుడూ అల్లు కుటు–ంబం కోసం మార్గదర్శకంగా నిలుస్తుంది. దివంగత అల్లు రామలింగయ్య సతీమణి కనకరత్నమ్మ కన్నుమూశారని తెలిసి చింతిస్తున్నాను. చెన్నైలో ఉన్నప్పటినుంచి ఎంతో ఆప్యాయత చూపేవారు. చుట్టూఉన్నవారిపై అమితమైన ప్రేమాభిమానాలు చూపేలా తన కుమార్తె సురేఖను తీర్చిదిద్దారు. కనకరత్నమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. అల్లు అరవింద్‌కు, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని పవన్ కల్యాణ్ తెలిపారు. వార్తతెలిసిన

వెంటనే అల్లు అర్జున్ కూడా చేరుకున్నారు. నానమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న అల్లు అర్జున్ ముంబైలో తన సినిమా షూటింగ్‌ను మధ్యలో ఆపేసి హుటాహుటిన హైదరాబాద్ వచ్చారు. అనంతరం నానమ్మ మృతదేహాన్ని చూసి కన్నీటిపర్యంతమయ్యారు. ఈ క్రమంలోనే అల్లు అరవింద్ ఇంటికి చేరుకున్న మెగాస్టార్ చిరంజీవి, ఆయన సతీమణి సురేఖ తన తల్లి మరణంతో శోకసంద్రంలో ఉన్న అల్లు అరవింద్, అలాగే తీవ్ర దుఃఖంలో ఉన్న అల్లు అర్జున్‌ను చిరంజీవి ఓదార్చారు. ఇక నానమ్మ మీద ఉన్న ప్రేమతో అల్లు అర్జున్ చిరంజీవి ఎదుట కంటతడి పెట్టు–కున్నారు. మరోవైపు అల్లు కనకరత్నమ్మ మృతి పట్ల సినీ ప్రముఖులు, అభిమానులు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు. పవన్ కల్యాణ్ సతీమణి కూడా హాజరయ్యారు. అయితే తన





అమ్మమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న నటుడు రామ్ చరణ్ మైసూరులో తన సినిమా షూటింగ్‌ను మధ్యలో ఆపేసి హుటాహుటిన హైదరాబాద్ వచ్చారు. అనంతరం అమ్మమ్మ మృతదేహాన్ని చూసి కన్నీటిపర్యంతమయ్యారు. ఈ క్రమంలోనే మేనమామ అరవింద్‌తో పాటు–అల్లు అర్జున్‌ని రామ్ చరణ్ ఓదార్చారు. పెద్ది సినిమా షూటింగ్‌లో మధ్యలో ఆపేసి రామ్ చరణ్ హైదరాబాద్ చేరుకున్నారు. నటులు వెంకటేశ్, బ్రహ్మానందం, దర్శకుడు త్రివిక్రమ్ ఆమెకు నివాళి అర్పించారు. పలువురు సినీ ప్రముఖులు వచ్చి పలకరించారు.

## ఎమోషనల్ స్టోరీ లైన్‌లో ఘాటీ

### విడుదల కోసం అభిమానుల ఆసక్తి




స్టార్ బ్యూటీ అనుష్క శెట్టి లీడ్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం 'ఘాటి' ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేసింది. దర్శకుడు క్రిష్ జాగర్లమూడి తెరకెక్కిస్తున్న ఈ చిత్రం ఎప్పుడు ఎప్పుడు విడుదల అవుతుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఈ సినిమా పలు కారణాల వల్ల వాయిదా పడుతూ వచ్చింది. ఇక ఇప్పుడు ఈ చిత్రం సెప్టెంబర్ 5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అయింది. ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషన్స్ కూడా శరవేగంగా జరుపుతున్నారు. ఈ క్రమంలో ఈ చిత్రం తాజాగా సెన్సార్ పనులు కూడా ముగించుకుంది. కాగా ఈ సినిమాకు సెన్సార్ బోర్డు యూ/ఎ సర్టిఫికెట్ జారీ చేసింది. ఈ సినిమాలో శీలవతి పాత్రలో అనుష్క స్టన్నింగ్ పర్ఫార్మెన్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకోనుందని చిత్ర యూనిట్ చెబుతోంది. ఈ చిత్ర రన్–టైమ్‌ను 2 గంటల 37 నిమిషాలకు లాక్ చేశారు మేకర్స్. కాగా ఈ సినిమాలోని యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులను థ్రిల్ చేస్తాయని చిత్ర యూనిట్ వెల్లడించింది. ఈ సినిమా కథ ఎమోషనల్ జర్నీగా ప్రారంభమై, ఇంటర్వెల్ వరకు సున్నితంగా నడిచినప్పటికి, ఇంటర్వెల్ తర్వాత మాత్రం ఆడియన్స్‌ను పూర్తిగా షాక్‌కు గురిచేయడం ఖాయం అంటున్నారు. ఇంటర్వెల్ తర్వాత కథ ఒక్కసారిగా అతి తీవ్ర యాక్షన్ మోడ్ లోకి వెళ్లి, గంజాయి మాఫియా నేపథ్యం పై రగిలే కథతో ప్రేక్షకులను సీట్ ఎడ్జ్‌లో కూర్చోబెట్టనుందట. కోట్లాది అభిమానులను సంపాదించుకున్న అనుష్క పెద్దగా సినిమాలు చేయక పోవడంతో, ఆమె అభిమానులు కొత్త సినిమా కోసం చాలా రోజులుగా ఎదురు చూస్తున్నారు.

## చిరుతో...వెంకటేశ్ చేరేది అప్పుడే




'మన శంకరవరప్రసాద్ గారు'గా సంక్రాంతి బరిలో సందడి చేయనున్నారు కథానాయకుడు చిరంజీవి. ఆయన –టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ చిత్రాన్ని అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. నయనతార కథానాయిక. హీరో వెంకటేశ్ ఇందులో ప్రత్యేక పాత్రలో సందడి చేయనున్నట్లు– అనిల్ ఇప్పటికే ప్రకటించారు. ఈ సినిమా కోసం ఆయన వచ్చే నెల మధ్య నుంచి సెట్లోకి అడుగు పెట్టనున్నట్లు– సమాచారం. హైదరాబాద్‌లో మొదలు కానున్న ఈ కొత్త షెడ్యూల్ కోసం ఇప్పటికే సన్నాహాలు మొదలయ్యాయి. ఈ కథలో వెంకీ పాత్రకు ఎంతో ప్రాధాన్యత ఉందని.. చిరుతో పాటతో పాటు– యాక్షన్ సీక్వెన్స్‌లోనూ భాగమయ్యే అవకాశముందని ప్రచారం జరుగుతోంది. వినోదం, యాక్షన్ అంశాల మేళవింపుతో సాగే ఈ కుటుంబ కథా చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతమందిస్తున్నారు.

# దసరా కానుకగా పవన్ కళ్యాణ్ ఓజి




### సువ్విసువ్వి పాటకు వేలాది లైక్‌లు

హరిహర వీరమల్లు చిత్రంతో నిరాశపరిచిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఓజీ చిత్రంతో ఫ్యాన్స్‌కి మంచి కిక్ ఇవ్వబోతున్నాడు. ఈ సినిమా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తోన్న ' ఓజీ ' చిత్రం దసరా కానుకగా సెప్టెంబర్ 25న రిలీజ్ కానుంది. నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్లో తెరకెక్కుతోన్న 'అఖండ 2' చిత్రం దసరాకి వస్తుందని ముందు ప్రచారం జరిగినా, అది రేసు నుంచి తప్పుకోవడంతో 'ఓజీ'కి మరింత ప్లస్ కానుంది. సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని డీవీవీ ఎంటర్–టైన్‌మెంట్స్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య నిర్మించారు. పీరియాడికల్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా రానున్న ఈ చిత్రంలో పవన్ సరసన ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయికగా నటిస్తోంది.



ఎప్పుడో రావాల్సిన ఈ చిత్రం పవన్ కళ్యాణ్ బిజీ షెడ్యూల్ కారణంగా కాస్త ఆలస్యమైంది. చివరికి అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని సెప్టెంబర్ 25న రిలీజ్‌కి సిద్ధమైంది. ఓవర్సీస్‌లో ఒకరోజు ముందుగానే ప్రీమియర్ షోలు పడనున్నాయి. ఇందుకోసం ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ కూడా మొదలయ్యాయి. ఈ చిత్రానికి సంబంధించి స్టోరీ లైన్ ఒకటి బలంగా వినిపిస్తోంది. అదే నిజమైతే 'ఓజీ' బ్లాక్‌బస్టర్ కావడం ఖాయం అంటూ ఫ్యాన్స్ చెప్పుకొస్తున్నారు.

సోషల్‌మీడియాలో వినిపిస్తోన్న సమాచారం ప్రకారం ... ముంబయి అండర్ వరల్డ్ నుండి పూర్తిగా మాయమైన 'ఓజస్ గంభీర' మళ్లీ తిరిగి రావడం, చీకటి ప్రపంచాన్ని శాసిస్తోన్న నిరంకుశ శత్రువైన ఓమి భావుని మట్టి కరిపించి తన సామ్రాజ్యాన్ని మళ్లీ ఎలా హస్తగతం చేసుకున్నాడన్నది చిత్ర కథగా తెలుస్తుంది.

ఓజస్ గంభీర ప్రత్యర్థుల్ని ఎంత కిరాతకంగా హతమార్చాడు, నమ్మక ద్రోహానికి పాల్పడిన వారిని ఎలా శిక్షించాడు వంటి సీన్స్‌ని సుజీత్ చాలా అద్భుతంగా తెరకెక్కించాడట. పదేళ్లు కనిపించకుండా పోయిన ఓజస్ ఎక్కడికి వెళ్లాడు, ఏం చేశాడు అన్నది ఏ మాత్రం గెస్ చేయలేరట. కథ వినడానికి రొటీ–న్‌గానే ఉన్నా సుజీత్ టేకింగ్ సినిమాని మరో స్థాయికి తీసుకెళతాడని ముచ్చటించుకుంటున్నారు. వినాయక చవితి సందర్భంగా రిలీజ్ చేసిన 'సువ్వి సువ్వి' సాంగ్‌లో అయితే పవన్ లుక్ ఫ్యాన్స్‌కి తెగ నచ్చేసింది అని చెప్పాలి. ఈ మూవీ కోసం ఫ్యాన్స్ చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## మిరాయ్ చిత్రంపై అంచనాలు పెంచిన ట్రైలర్

ఈ మధ్యకాలంలో వందల కోట్ల బడ్జెట్‌తో రూపొందుతున్న సినిమాలు కూడా గ్రాఫిక్స్ విషయంలో నెటిజన్లను మెప్పించలేక ట్రోలింగ్ బారిన పడుతున్నాయి. కానీ యంగ్ హీరో తేజ సజ్జ పరిమిత బడ్జెట్‌లోనూ వావ్ ఫ్యాక్టర్ ఉన్న విజువల్ సినిమాలతో సూపర్ హీరోగా ఎదుగుతున్నాడు. 'హనుమాన్'

తర్వాత ఆయన జాగ్రత్తగా సినిమాలు ఎంచుకుని, పాన్ ఇండియా ప్రేక్షకులకు యూనివర్సల్ కంటెంట్ అందిస్తున్నాడు. తాజాగా, కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కిన 'మిరాయ్' ట్రైలర్ రిలీజ్ అయింది. కేవలం మూడు నిమిషాల –ట్రైలర్ మాత్రమే అయినా, సినిమాపై అంచనాలను విపరీతంగా పెంచింది.

ప్రారంభం నుండి ముగింపు వరకు ప్రతి ఫ్రేమ్ గూస్‌బంప్స్ ఇచ్చేలా ఉంది. ఈ మధ్యకాలంలో ఇంత యునానిమస్ పాజిటివ్ రెస్పాన్స్ పొందిన –ట్రైలర్ మరొకటి రాలేదని చెప్పాలి. –ట్రైలర్‌లో హీరో తేజ సజ్జ, విలన్ కోసం వెతికే తొమ్మిది శక్తివంతమైన గ్రంథాలు, వాటిని అడ్డుకునే యోధుడి పోరాటం, ఎనర్జిటిక్ యాక్షన్ స్టంట్స్, అడ్వెంచర్ ఎలిమెంట్స్ అందించిన విధంగా సన్నివేశాలు ఉన్నాయి.యోధుడిగా కనిపించబోతున్న తేజ.. మరోసారి సూపర్ హీరోగా –ట్రైలర్‌తో సక్సెస్ అయ్యాడు. –ట్రైలర్ చివర్లో శ్రీరాముడు షాట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ విజువల్ ఎఫెక్ట్స్ విషయంలో సోషల్ మీడియాలో ప్రశంసలు పొందుతోంది. ఈ సినిమాలో డైనమిక్ హీరో మంచు మనోజ్, సీనియర్ హీరోయిన్ శ్రియ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మొత్తంగా, ఈ ఫాంటసీ యాక్షన్–అడ్వెంచర్ సినిమా పాన్ ఇండియా ప్రేక్షకులకు అంచనాలను పెంచుతూ, సెప్టెంబర్ 12న బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్ చేయడానికి సిద్ధంగా ఉంది.




## సంక్రాంతి బరిలో స్టార్ హీరోల సినిమాలు




టాలీవుడ్‌లో సీజన్ అంటేనే సినిమాల పండుగ అని చెప్పాలి. ముఖ్యంగా సంక్రాంతి సమయంలో ప్రేక్షకులు థియేటర్ల వైపు పరుగులు తీస్తారు. ఆ క్రేజ్ దృష్ట్యా పెద్ద హీరోలు, స్టార్ డైరెక్టర్లు, ప్రముఖ బ్యానర్లు అన్నీ ఈ సీజన్‌లోనే తమ సినిమాలను రిలీజ్ చేయాలని చూస్తుంటారు. కానీ ఇలాంటి హై వాల్యూ సీజన్‌లో ఎక్కువ సినిమాలు ఒకేసారి వస్తే అవి ఒకదానితో ఒకటి క్లాష్ అవ్వడం తప్పదు. ఎందుకంటే మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న 'మన శంకర వరప్రసాద్ గారు'మూవీ సంక్రాంతి రేసులో ఉన్న విషయం తెలిసిందే. మరోవైపు పాన్–ఇండియా స్టార్ ప్రభాస్ కూడా 'రాజా సాబ్' సినిమాను జనవరి 9న రిలీజ్ చేస్తామని అధికారికంగా ప్రకటించారు. ఇంతలోనే నందమూరి బాలకృష్ణ నటిస్తున్న 'అఖండ 2' అనుకోకుండా వాయిదా పడింది. సెప్టెంబర్ 25న రిలీజ్ అవ్వాల్సిన ఈ చిత్రం ఇప్పుడు సంక్రాంతి సీజన్‌కి మళ్లే అవకాశం ఉంది. అంటే 2004లో లానే మళ్లీ చిరంజీవి, బాలకృష్ణ, ప్రభాస్ సినిమాలు ఒకేసారి బరిలోకి దిగే పరిస్థితి కనిపిస్తోంది. అంటే 2026 సంక్రాంతి కూడా తెలుగు సినిమా అభిమానుల కోసం ఒక మరపురాని బాక్సాఫీస్ ఫెస్టివల్ అవుతుందనడంలో సందేహం లేదు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609